# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక


TFAS CELEBRATES 20th ANNIVERSARY



**Visit TFAS Home Page http://www.tfas.net Sept. – Oct. 2004**


**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Dr. Ramakrishna Seethala**
**17 West Kincaid Drive**
**Princeton Junction, NJ 08550**



PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick, NJ
08901


**Return Service Requested**

# Stone & Tile Outlet

## Warehouse Outlet - Factory Direct to You

- **Granite**
- **Slate**
- **Travertine**
- **Marble**
- **Ceramic**
- **Tumbled Stones**
- **Porcelain**
- **Onyx**
- **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom 100's of colors & styles

In-House Designers · Free Estimates · Complete Expert Installations

*Also Available*

*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops · Vanities · Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

17 West Kincaid Drive, Princeton Junction, NJ 08550

# తెలుగు జ్యోతి

సంపుటి : 21 సంచిక : 5

సెప్టెంబరు-అక్టోబరు 2004

**Board of Trustees**
**2004 & 2005**

**President**
***Dr. Ramakrishna Seethala***
17 West Kincaid Drive
Princeton Junction, NJ 08550
(609) 936- 9195
president@tfas.net

**Vice-President**
***Dr. Premanand Nandiwada***
15 Mocking Bird Ave.
Colts Neck, NJ 07722
(732) 683-0827
vicepresident@tfas.net

**Secretary**
***Dr. Sunita Kanumury***
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-7705
secretary@tfas.net

**Treasurer**
***Dr. Rathnam Chaguturu***
3 Edith Court
Princeton Junction, NJ 08550
(609) 275-9521
treasurer@tfas.net

**Annual Events**
***Dr. Janani Krishna***
(732) 957-0404
jananikrishna@comcast.net

**Youth Services**
***Mrs. Madhavi Vemuri***
(732) 251-4983
vemurisr@aol.com

**Membership Services**
***Mr. Pingali Subba Rao***
(973) 635-2467
membership@tfas.net

**IT Services**
***Mrs. Manju Bhargava***
(973) 983-0596
info@tfas.net

**Community Affairs & Special Projects**
***Mr. Sudhakar Rayapudi***
(973) 208-8957
projects@tfas.net

**Advisor**
***Mr. Dama Venkaiah***
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor: Late Dr. Kidambi Raghunath**

**Editor: Dr. Murty P.Bhavaraju,** Email: bhavaraju@optonline.net, Phone: (908) 252-9434
**Associate Editors:** Mr. Anantha Sudhaker Uppala, Mrs. Radha Kasinadhuni
**Editorial Committee:** Dr. Ramakrishna Seethala, Mrs. Manju Bhargava, Dr. Prasad Chodavarapu, Mr. Diwakar Peri, Mrs. Syamala Dasika, Dr.Pemmaraju Venugopala Rao.

## మా మాట

తెలుగు జ్యోతి పాఠకులకి దీపావళి సుభాకాంక్షలు. ఈ సారి "మా మాట" నువ్వు రాయకూడదా అని భావరాజు ముర్తిగారు నాతో అన్నారు. ఇంతవరకు ఇతరులు రాసినవాటిని టైపు చెయ్యడమే కాని నేను రాయడం అలవాటు లేదు. ఏమిటి రాయనూ అని లోచిస్తుంటే "how about a story" అనిపించింది. ఇది చిన్నప్పుడు మా అమ్మమ్మ నాకు చెప్పిన కథ.

ఒకప్పుడు దేవశిల్పి విశ్వకర్మ, రాక్షసశిల్పి మయుడు ఎప్పటికీ చెదరని అందాన్ని సృష్టించాలని పోటీ పడి అందమైన అమ్మాయిల బొమ్మలని చెక్కారు. వాటిల్లో ఏది బావుందో చెప్పడం బ్రహ్మదేవుడికి కూడా సాధ్యం కాలేదు. కాలమే ఏది శాశ్వతంగా ఉండిపోయే అందమో నిర్ణయిస్తుందని అందరూ అనుకున్నారు. మయుడు బ్రహ్మచేత తన బొమ్మకు ప్రాణం పోయించుకున్నాడు. ఆమే మయుడి భార్య కళ. అది చూసి విశ్వకర్మ చివరకి నేనే గెలిచాను. నీబొమ్మకి జరామరణాలు తప్పవుకదా అన్నాడుట. దానికి మయుడు నవ్వి వెర్రివాడా నాబొమ్మ అందం రాబోయే తరాలలో శాశ్వతంగా నిలిచిపోతుంది. నీ బొమ్మ కాలగతిలో శిధిలం అవుతుంది అన్నాడుట.

ఈ కథ ఎందుకు చెప్పానంటే... మన తెలుగు కళా సమితికి ఈ ఏటికి 20 ఏళ్ళు నిండాయి. ఈ ఇరవై ఏళ్ళలో మనం జరుపుకున్న పండుగలు, చేసిన కార్యక్రమాలు, సన్మానించిన కళాకారులు, సాహితీవేత్తలు, సంఘసేవకులు కోకొల్లలు. మన ఈ గతచరిత్రలో గర్వించదగిన సంఘటనలు, మరపురాని మధురక్షణాలు ఎన్నోవున్నాయి. ఇది చరిత్ర, జరిగినకథ. (CONT'D P-10)

## విషయ సూచిక

| | |
|---|---|
| మామాట -- | 3 |
| From the President -- | 5 |
| మెఱుపులు: -- వేమూరి వేంకట రామనాధం | 9 |
| తెలుగు సాహితీ సదస్సు - వంగూరి | 11 |
| తెలుగు సాహితీ సదస్సు - శ్యామలా దశిక | 13 |
| స్థితప్రజ్ఞుడు - చల్లా సత్యవతి | 17 |
| An Indelible Memory - Balu | 19 |
| A Sweet Lesson–Giridhar Veeramaneni | 20 |
| అమెరికాలోవసంతం - వైదేహి శశిధర్ | 21 |
| Cultural associations?- Rajita Bhavaraju | 21 |
| కారుకూతలు -- కిషోర్ ధారా | 22 |
| పద్యాలు - శ్రేయస్ పంచాగ్నుల | 27 |
| **Community News** | 28 |
| Membership -- Matrimonial | 29 |
| Fall Colors-Bulusu Lakshman | 30 |
| అనగనగా ఒక రాజు-కట్టా గోపాలకృష్ణమూర్తి | 30 |
| కాపురంచేయడం ఎలా?- వంగూరి | 33 |
| Festival of Lights-Bulusu Lakshman | 34 |

ముఖచిత్రం:

దీపావళి - రత్న శీతాల

**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS

We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# IMMEDIATE
# CARE PSYCHIATRIC CENTER



**What is ICPC?**

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

**Feel the difference!**

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

Services

CHILD, ADOLESCENT, ADULT,
GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

## FROM THE PRESIDENT......

Namaste, Greetings for a happy and healthy festival season of Vianyakachavathi, Dussehra and Deepawali. I hope you all had a good summer. The fall is here with beautiful foliage colors and schools are open with kids having good time with friends.

Twenty years ago, TFAS was founded with a great vision to foster, promote and encourage Telugu language and literature and arts and cultural activities of Telugus in North America. The Telugu population at that time was not much and TFAS functions helped Telugus to meet, socialize and develop contacts in addition to the above objectives. A good number of early TFAS life members moved out of NJ but are still kept in contact with TFAS activities through the flagship magazine Telugu Jyothi (TJ). Telugu population increased very rapidly with the IT boom in the last few years. However, the TFAS membership did not increase proportionately. The new Telugu migrants have lot of friends and family members in USA and building their own social circles. Most of them are not aware of the existence of TFAS or they feel that they can wait until they have school going children to perform on stage at TFAS events. Lot of small parallel groups are coming up like mushrooms which are hurting organizations like TFAS. Another mission of TFAS is to preserve and propagate Telugu cultural heritage amongst future generations. We need active involvement of new TFAS members to reach this young Telugu population and improve membership. We seek help of this young generation to brain storm and give us some ideas. TFAS has to improve the participation of the second generation kids, high school and college kids. If they can volunteer their time and try to identify the items of interest for the youth, TFAS is willing to work with them. We are starting a ***Youth Corner*** in TJ from this issue for youth to express their views and ideas. You may contact me or our youth services trustee.

TJ has been running uninterruptedly from the time of inception. Thanks to the Late Raghunath Kidambi, editor of TJ for running the magazine with the help of talented editorial committee especially Dr. & Mrs. Bhavaraju. Now Dr. Bhavaraju is the editor of TJ and hope he gets good support from TFAS members to take the magazine to the next level. I know for sure, there is enough talent amongst us who can write stories, essays, poems, draw cartons and pictures but they are not coming forward to contribute to TJ. Many of us postpone pursuing interests and hobbies to retirement. We don't know how long one lives and postponing may mean in some times it never happens. So I urge you all to spare time now to pursue your hobbies and interests that will not only relieve you from work pressures but also give you happiness. My dream is to see TJ being filled with articles contributed from Telugus from only North America.

TFAS along with TLCA participated in the India Day Parade on August 15th in Manhattan with a beautiful decorated Float. In spite of rain several thousand of people attended the parade and cheered their favorite floats. We would have liked more TFAS members attending and cheering the TFAS-TLCA float. TFAS arranged summer picnic on August 21st at Merril Park. Unfortunately, due to thunder-storms and heavy down pour the turnout was lower than our expectations. Even in that miserable weather, people who ventured to come, stayed to the end and had fun with a new Musical Bingo game. My thanks are to all those participants. I thank the ***annapoornalu*** who prepared delicious foods and Madhavi Vemuri for coordinating the food arrangements.

TFAS hosted the 4th Telugu Literary Symposium of America at Bridgewater Temple on October 9-10 and was sponsored by Vanguri Foundation. I am very happy to note that majority of the attendees to the Telugu Sahithi Sadassu were TFAS members. The sadassu was a great success with dignitaries from India and USA giving memorable speeches, stimulating discussions, and reading their writings.

TFAS will be celebrating Deepawali on November 7th at Woodbridge High School from 12.-6 PM with lunch and variety cultural program from local artists and professional artists. Please come with family and friends and enjoy Deepawali celebrations with TFAS members.

**– Seethala Ramakrishna**

## ATTENTION YOUTH

Dear TFAS members,
The Telugu Jyothi in conjunction with the Telugu Fine Arts Society has avidly served the Telugu community for several years. In the past we have offered a platform for young adults to spotlight their interests, concerns, and opinions through an informative and interactive youth section of the Telugu Jyothi. In the past, topics of articles included customs, traditions, culture, education, social issues, politics, etc. We would like to reinstate a youth page in the printed TJ as well as feature articles and eventually an entire youth section of the TJ website. I would like to invite anyone interested in writing, editing, or have any other contributions or suggestions to email me at madhavi_dk@hotmail.com.

**-- Madhavi Kasinadhuni**

## Hello Readers!

As part of its service to our members, TFAS (Telugu Fine Arts Society) will be pleased to publish free of cost the following information about our life members and their families in our flagship magazine, Telugu Jyothi:

- Birth
- Monumental Birthdays
- Wedding Announcement
- Milestone Wedding Anniversary
- Graduation
- Creative/professional achievements
- Obituary

Members are requested to send the information for publication by email to ramakrishna.seethala@bms.com or mail to: Dr. Ramakrishna Seethala, President, TFAS 17 Kincaid Drive West, West Windsor, NJ 08550
Please include your name, address, phone number and email address for correspondence.

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

**FOR OLD FASHIONED DEDICATION AND SERVICE...**

This is the best time to be
**MOVING UP** in your life!
**OWNERSHIP OF A HOME IS A GREAT AMERICAN TRADITION & STILL THE BEST INVESTMENT!**



**Sujani Murthy**
Sales Associate
International President's Circle

I specialize in all areas of New Jersey and I can provide assistance anywhere in the USA, including school reports, new construction, resale information, and relocation packages.

Call me today for all of your real estate needs. You can reach me at (609) 750-4127 (Direct) or (609) 275-9114 (Evenings) or you can also reach me by e-mail at SujaniMurthy@Hotmail.com

I look forward to hearing from you.

**Office: (609) 799-8181 ~ Direct: (609) 750-4127**
www.ColdwellBankerMoves.com/Sujani.Murthy

COLDWELL BANKER
RESIDENTIAL BROKERAGE

©2003 Coldwell Banker Real Estate Corporation. Coldwell Banker® is a registered trademark of Coldwell Banker Corporation. An Equal Opportunity Company. Equal Housing Opportunity. Owned and operated by NRT Incorporated.

తెలుగు కళా సమితి

**Approved by TFAS**

☐ Yes ☐ No

## Telugu Fine Arts Society (TFAS)

TFAS is a NJ (USA) based not-for-profit organization dedicated to promote Telugu culture and heritage since 1984, TAX ID#: 222-2534-166

# Project Sponsorship Form

TFAS actively promotes its members to sponsor worthy and needy projects at/of non-profit organizations in India or in USA. Sponsor(s) should furnish details pertaining to the project and obtain approval from TFAS executive committee prior to raising/donating the required funds. All funds raised and donated for this purpose are tax-exempt.

**Project Title:** ______________________________

**Date Received:** [ D D M M Y Y Y Y ]

**Brief Description of the Project:** ______________________________

______________________________

**Benefits to the Community:** ______________________________

______________________________

**Sponsor Name:** ______________ **SS# (Tax ID):** ______________

**Address:** ______________________________

**Telephone No:** ______________ **email:** ______________

**Beneficiary Organization Name:** ______________________________

**Address:** ______________________________

**Telephone No:** ______________ **email:** ______________

**Registered:** ☐ Yes ☐ No **Non-profit:** ☐ Yes ☐ No

**Type of Organization:** ○ Cultural ○ Educational ○ Social

○ Other, Specify: ______________________________

**Coordinator(S) Name:** ______________________________

**Address:** ______________________________

**Telephone No:** ______________ **email:** ______________

**Project Cost:** $______________ **Beneficiary Contribution, if any:** $______________

**Sponsor's Contribution:** $______________ **Matching Funds, if any:** $______________

***** **Please Make Check Payable to Telugu Fine Arts Society** *****

It is understood that

- the sponsor bears all the charges related to the bank wire transfer of funds to the receiving organization
- 1.5% ( 2.5% for nonmembers) of the total funds donated by life-members shall remain with TFAS, and the funds will be used in supporting TFAS sponsored events/projects.
- the sponsor will assure that the proposed project will be completed as planned, and notify TFAS about any changes in the timelines or the scope of the work.
- the sponsor will obtain and submit quarterly or periodic progress reports, and the final project report along with expense summary from the beneficiary organization within 3 months of the completion of the project.
- the sponsor does not derive ANY personal benefit from this project.

**Sponsor's Signature:** ______________ **Notary:** ______________

**Date**______________

Address Correspondence to: Dr. Sunita Kanumury, Secretary-TFAS, 10 Bluebird Court, Randolph, NJ 07689; Phone: 973-366-7705, e-mail: secretary@tfas.net

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

## DR. SABITHA B SUNDARESH MDS, DDS

## 652 GROVE AVE

## EDISON NJ 08820

## (732)-549-6082

| | | |
|---|---|---|
| *FILLINGS | *ROOT CANAL | * FLOURIDE TREATMENT |
| *ROOT PLANING | *WHITE FILLINGS | *EXTRACTIONS |
| *CROWNS & BRIDGES | *DENTURES | *PARTIALS |
| *LAMINATES | *WHITENING | *BONDING |

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

# మెఱపులు: జ్ఞాపకాలు వ్రాయటం

## వేమూరి వేంకట రామనాథం, న్యూయార్కు

నేను వ్రాసిన జ్ఞాపకాల రచన నొకటి నిన్న - సరిగా నిన్ననే - అజో-విభొ-కందాళం ఫౌండేషన్ వారు ఆవిష్కరించారు. దాని పేరు 'నేను, ఆంధ్ర విశ్వవిద్యాలయము'. ఇది నేను అక్కడ విద్యార్థిగాను, తరువాత ఉపాధ్యాయునిగాను ఉన్న రెండు దశాబ్దాలకు చెందినది (1938-58). అర్ధశతాబ్దం వెనుకటి విషయాలు దాని యితివృత్తం. అది కథగాని నవలగాని కాదు, కల్పన మీద అల్లుకు పోవటానికి. అది కేవలం నాకు జ్ఞప్తి యున్న విషయాలను సమీకరించటం.

ఆ రచన పూర్తి అయిన పిదప, జ్ఞాపకాలను క్రోడీకరించటం ఎంత కష్టంతో కూడిన సాహసమో నాకు తేటతెల్ల మయింది. ఈ వ్యాయామంలో రెండు ముఖ్యమైన పరిమితులున్నాయి. ఒకటి (జ్ఞాపక) శక్తి, రెండవది అనురక్తి. మొదటిది భగవంతుని దయ మీద ఆధారపడి ఉంటుది. అదృష్టవశాత్తు అప్పటి వివరాలు ఛాయా చిత్రం లాగా నా మనస్సులో నిల్చి ఉన్నాయి. ఆ చెలమను సవ్యంగా కాలువలు చేయటం ముఖ్య మైన ఆవశ్యకత అయింది.

ఇక రెండవది అంత ఇతమిద్ధంగా నిర్వచించలేను. జరిగిన యెన్నో సన్నివేశాలను, నాటి అసంఖ్యాకులైన పాత్రలను, ఎన్నికతో విశ్లేషిస్తూ, 'సరి'యని నాకు తోచిన వివరాలు రచనలో పొందు పఱచాలి. ఆ తీరు పాఠకునికి తగినంత కుతూహలం కలింగించేట్లు ఉండాలి, లేదా 'నా' చరిత్రలోని ఏవో సామాన్య-అంశాలుగా పరిణమిస్తాయి. అవి కేవలం ఆంధ్రవిశ్వవిద్యాలయ చరిత్ర కాదు. అవి 'జరిగినవి' అన్న వఱకే వాటిలో చారిత్రికత ఉంది గాని, జరిగిన అన్నింటిలో ఏ కొన్ని మాత్రమే రచనాంశాంలుగా ఎన్నుకొనాలి, అన్న సమస్యకు చాల ప్రాముఖం ఉంటుంది. విశాఖ నుండి విజయవాడకు మనం పోతూ ఉండగా, దారిలో తాడి వస్తుంది, దువ్వాడ వస్తుంది, అనకాపల్లి, పోను పోను సామర్లకోట, రాజమండ్రి, నూజవీడు ... వస్తాయి. కాని ప్రయాణానికి కారణం, సరళత్వం, ప్రయోజనం అవి కాదు. అలాగే యీ రచనలో నేను ఇమిడ్చిన సన్నివేశాల యెన్నికలో - బహుశాతంలో - కొంత నైతిక, వైజ్ఞానిక, సాంఘిక, లేక, సంస్థాత్మకమైన స్పృహ ఉన్నది. ఉదాహరణకు, 1947-48 ప్రాంతంలో మొదటిసారిగా ఒక విద్యార్థినిని రంగం మీద యెక్కించి నృత్యం చేయించటం అన్న ఉదంతం నేను పేర్కొనటం వెనుక, ఆ నాటి 'పురాతన' దృక్పథం - 'వద్దు' అని, ప్రగతి దృక్పథం - 'ముందంజ వేయాలి' అని, అయినా తగిన కట్టుబాట్లు అవసరం, జాగ్రత ఉంది అన్న అవగాహన ఉన్నాయి. ఇలాంటి వివిధ నిశ్చయాంశాలను పైకి తీసికొని రావటం ఆ సన్నివేశం నా రచనలో చేర్చటం లో ముఖ్య-ఉద్దేశ్యం.

జ్ఞాపకాలను సంకలించటంలో - అందులో కొంతగా నైనా ఆత్మకథతో కూడినవి - రచయిత అతి జాగ్రత వహించ వలసిన రెండు ప్రత్యేక-అంశాలున్నాయి. ఒకటి, తననే అద్దంలో చూసుకుంటూ వ్రాయరాదు. దానిలో ఎంతో ప్రకృతి సౌందర్యానికి ఆకరమైన ప్రతిబింబాలను స్ఫుటంగా ప్రదర్శితం చేయాలి. రెండు, ఇంకొక ముఖ్యమయినది: ఎవరి మీద 'ఈగ' వాలకుండా వ్రాయాలి. ఏ కాలంలో నైనా, ఏ సంఘంలో నైనా, 'గుసగుసలు' ఉంటూనే ఉంటాయి. కాని యెవరిని గూర్చి అనుచితమైన విషయాలను వ్రాయరాదు - పైగా, ఎన్నో దశాబ్దాల వెనుకటి పాత్రల మీద. వారు తిరిగి మాటాడ లేరు గదా, చాల మంది వియత్తలంలో ఉండటం వలన!

ఈ విధమైన జాగ్రత నేను ఇంతకు ముందు వ్రాసిన 'డాన్ టు డస్కు'లో కూడ విస్పష్టం చేశాను. నేను ఎన్నో ఏండ్లుగా 'తెలుగు జ్యోతి'లో వ్రాసే 'మెఱపులు' లో కూడ వ్యక్త్యుల మీద ఈగయే కాదు, దోమ కూడ వాలనట్లు వ్రాస్తూ ఉన్నాను. (నిజానికి దోమ యింకా ఎక్కువ జాడ్య కారణం!)

ఈ జాగ్రత అనుకొన్నంత సులభమైనది కాదు. అందఱను మహారథికులుగానో, శ్రీరామచంద్రులుగానో రూపించటం కూడని పని. ఒక్కొక్కరి ప్రజ్ఞకు, శీలానికి సమంజసమైన రూపకల్పనం చేయాలి. ఇది 'తులన' అన్న వైజ్ఞానిక సంప్రదానికి చెందిన ఆంక్ష. దీని సమంజసత్వం రచయిత యొక్క వివేకం మీద ఆధార పడి యుంటుంది. మనోఫలకంలో నిలిచిన పూర్వ స్వరూపాల ప్రవర్తనలలో ఆంతరంగికంగా ఐక్యమంది రచయిత తన కలం నడిపించాలి. ఇది నా దీర్ఘ రచనానుభవంలో నా వయసు నేర్పిన విచక్షణ మీద ఆధారపడి యుంది. డాక్టర్ సి. ఆర్. రెడ్డి అనే వారు: 'చాల మందికి వయసు ఉన్నదికాని, అనుభూతి లేదు' అని. ఇక్కడ 'అనుభూతి' అన్నది ఒక సద్గుణం సూచించే పద ప్రయోగం వయసు అన్నదో, బ్రదికి యున్న ప్రతి వానికి అనుక్షణం పెరుగుతూనే ఉంటుంది. - తాడి చెట్టు యెదిగి నట్లు.

ఈ ప్రస్తుత జ్ఞాపక సంకలనంలో ఒక విశిష్ట మైన భాగం ఆ నాటి మహనీయులు చాల మంది మీద ప్రత్యేక ప్రకరణాలు - సుమారు 25 మంది మీద: ఉ. డాక్టర్ సి.ఆర్. రెడ్డి, డాక్టర్ వి.యస్. కృష్ణ, ఆచార్య మామిడిపూడీ వెంకట రంగయ్య, ఆచార్య పింగళి లక్ష్మీకాంతం. నేను వ్రాసినది వారి సంగ్రహ జీవిత చరిత్రలు కాదు ఆనాడు వారు విద్యార్థుల మీద, విశ్వవిద్యాలము మీద చూపిన ప్రభావం కేంద్ర కథావస్తువుగా వ్రాశాను. విద్యాసంస్థ యొక్క ఆదర్శాలలో చదువు చెప్పటం ఎంత ముఖ్యమో,

విద్యార్థుల నైతికాభివృద్ధి మీద ప్రభావం చూపటం కూడ అంత ముఖ్యమని నా ఉద్దేశ్యం. ఆ తొలి దశాబ్దాలలో ఈ ఆదర్శానికి ఎక్కువగా స్థానం ఉండేది. ఈ విషయం విపులీకరించటం ఈ వైయక్తిక ప్రకరణాలలోని ఒక ముఖ్య-ఉద్దేశ్యం.

ఆంధ్ర విశ్వవిద్యాలయం గూర్చి వ్రాసిన ఈ రచనలో నేను పూనిన మఱొక జాగ్రతా విశేషం మనవి చేస్తాను. అప్పటి ఆ విశ్వవిద్యాలయ వివరాలు కొన్ని అభినందిస్తూ, ఆ తరువాత అక్కడగాని యితర విశ్వవిద్యాలయాలలో గాని తటస్థమవుతున్న భిన్న పరిస్థితులను గుఱించి నేను ప్రసంగించ లేదు. అలాంటి ప్రసంగం 'సరదా'గా ఉండ వచ్చును గాని, అది నా ప్రధానధ్యేయం కాదు సరిగదా, ఆనాటికీ తరువాత సంభవమైన విశ్వవిద్యలయస్థితులను ఎఱిగిన వారికి నా 'నాటి' రచనలోని వ్యత్యాసవిశేషాలను తమ విశ్లేషణకు, విచక్షణకు, సమాపనకు వదలాను. క్రమంగా విశ్వవిద్యాలయాల స్థితిగతులలో - ఈ ఆంధ్ర విశ్వవిద్యాలయములో నైన - వచ్చిన మార్పులను చారిత్రిక దృక్పథంతో అవగాహన, పోలిక చేయదలచిన వారికి ఆ తులనావకాశం వారి ప్రజ్ఞకు, ఇచ్చకే వదలుతాను.

జ్ఞాపకాలు వ్రాయటం ఒక కష్టసాధ్యమైన ప్రక్రియ - ఫలవంత మైన ఆంతర్యం అందులో ఉండవలెనంటే. జ్ఞాపకాలు పూలు లాగా చిమ్ముకు పోయిన పరిసరాలలో మధువు పేర్చే నిశ్చిత ధ్యేయంతో ఝుమ్మ్మ మనే తేనెటీగా ఆ రచయిత తన కలం కదలించాలి. ధ్యేయం విరజిమ్ముకుపోయిన పూలకు ఛాయా చిత్రం తీయటం కాదు, వానిలోని తేనెను తుట్టెగా పేర్చటం, అది ఆ తేనెటీగెలకే కాక యితరులకు మధురమైన రుచిని కలిగించే అవకాశం కలిగించటం. సాధారణంగా ఎవరి జ్ఞాపకాలలో వారు కొంతగానైనా పాత్రగా ఉంటారు, కాని తానే రచనకు కథానాయకుడుగా కనిపించి, అది అంతా తన చుట్టు తిరిగే గానుగ లాగా అమర్చటం అంతగా ప్రశంసకు నోచుకొనే ప్రయత్నం కాదు. ఈ కారణంగా తనను పూర్తిగా తెర వెనుకనే నిల్పికొని రచన సల్పటం కూడ అంత ప్రశస్త మయిన ప్రక్రియ కాదు. అప్పుడది ఒక వైజ్ఞానిక వ్యాసం అవుతుంది. నేను 'డాన్ టు డస్క్' అన్న నా ఆత్మకథాత్మక మైన ఇంగ్లీషు రచనలో నా వృత్తిపరమైన విషయాలకు ఎంత ప్రాధాన్యం ఇచ్చానంటే, నా పిల్లలు 'నీ సంగతి అంతగాలేదే' అనేటంతగా. వారి విమర్శను సవిచక్షణగా అర్థం చేసికొని అక్కడక్కడ 'నన్ను' మఱింతగా ప్రవేశపెట్టుకొన్నాను.

ఇది 'తులనం' తో కూడినసమస్య. రచన కేవలం 'వ్యాసం' కారాదు, కాని అంతా 'సొంత'గోడు కాగూడదు కూడ. ఈ రెండు పరీక్షలకు నెగ్గి, మధ్యస్థంగా వ్రాసిన జ్ఞాపకాల ప్రాధాన్యం ప్రస్ఫుటీకరించటం ఎంత ముఖ్యమో, అది సాధించటం అంత కష్టం.

చిట్ట చివరి మాట. కథ వలె తన ఇచ్చ వచ్చి నట్లు కలం ఆడించటం, అందులోని పాత్రాల ప్రాముఖ్యాలు తన ఇష్టం వక్చినట్లు సరి దిద్దటం, జ్ఞాపకాల వ్రాతలో చెల్లవు. ఎంతో బిగిసిన భూతకాలం నుండి కొంత కొంతగా పెకలించి దానిది అక్షర స్వరూపం కల్పించాలి. 'ఎంత యెంతగా' అన్నది నిరంతర ప్రశ్న. దీనికి సర్వ సంతృప్తికరమైన సమాధానం లేదు. పైగా అది చదువరికి ముందు పుటకు పోవాలన్న ఉత్కర్ష కలిగించేట్లు ఉండాలి.

జ్ఞాపక రచన సందర్భంలో ఒక తీరని సమస్య ఉంది. క్రోడీకరించిన జ్ఞాపకము నిజముగా తటస్థించినదేనా, కారణం ఏది అయినా? ఈ ప్రశ్నకు నిక్కమైన సమాధానం రచయిత త్రికరణ శుద్ధి మీదనే ఆధారపడి ఉంటుంది. 'ఇది జరిగింది' అని చూచిన వారు చెప్పగలరు కాని, 'ఇది జరుగ లేదు' అని ఎందఱు చెప్పినా, ఇంకా ఎవరో ఎఱిగిన వారు ఉండవచ్చును అన్న తర్కం ఉంటుంది. అంతే కాదు, 'ఇది చాల పురాతన మైన విషయం, ఆ యెఱిగినవారు 'ఇక్కడ లేరు' అని కూడ ఆ అర్థవంతంగానే వాదించ వచ్చును. ఈ సమస్యకు పరిష్కారం రచయిత నిజాయితీ మీదనే నిలుస్తుంది.

ఇన్ని సాధాకబాధకాలున్నాయి 'జ్ఞాపకాలను' వ్రాయటంలో. మిగత ప్రక్రియ లెన్నో చేసియున్న వాడిని కాబట్టి, వాటికి దీనికి గల భేదాలు నాకు కొంత వివరంగా తెలుసును. చదువరుల కొకే చివరి మనవి. ఇన్ని విధాల సమస్యలతో కూడిన 'జ్ఞాపక' నిరూపణలను చదివేప్పుడు ఇందులో కొన్నింటి నైన పాఠకమహాశయులు 'జ్ఞాపకం' ఉంచుకొనండి.

ఈ రచనను చేయుమని కోరిన ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ కు నా కృతజ్ఞతలు.

---

(FROM P. 3)

అయితే మన భవిష్యత్తు ఏమిటి? మనం సంస్థని స్థాపించడం వృద్ధి చెయ్యడం ఒక ఎత్తు. అయితే దాన్ని మన తరవాత అందుకుని కొనసాగించే సంఘబలాన్ని సమకూర్చడం మరొక గొప్ప బాధ్యత. భవిష్యత్తు అనగానే "New Generation" అనేమాట మనకి తడుతుంది. మన యువతని మనసమితిలో భాగంగా వుంచాలని, మన కార్యక్రమాలలో పాల్గొనడాన్ని ప్రోత్సహించాలని ఇన్నేళ్ళుగా ప్రయత్నం చేస్తూనే ఉన్నాము. కాని ఫలితం అంతగా కనబడలేదనడం అతిశయోక్తి కాదని మీరు కూడా ఒప్పుకుంటారు కదా?

దీన్ని గురించి మనం ఏం చెయ్యాలి అన్నది ప్రశ్న. దీనికి సమాధానం ఏమిటి ? ఏలా సాధించగలం అన్నది మనకందరికీ సంబంధించిన సమస్య. దీనికి జవాబు వెదకడం, దొరికేదాక ప్రయత్నం చెయ్యడం మన బాధ్యత, కర్తవ్యం అంటాను. మీరేవంటారు?

మనవందరివి "busy lives" అని తెలుసు. కాని దయచేసి ఈవిషయం గురించి లోచించి, మీ పిల్లలతోనూ, వాళ్ళ స్నేహితులతోనూ మాట్లాడి, ఈ సమస్యా పరిష్కారానికి ఉపయోగపడే మీ అభిప్రాయాలని, అమూల్యమైన సలహాలనీ ఎడిటరుగారికి రాసి పంపమని మరీ మరీ కోరుతున్నాను.

మనలాగే మన పిల్లలు కూడా ఇది మన తెలుగు కళా సమితి అనుకున్న రోజు తె.క.స. కి నిజమైన పుట్టిన రోజు పండుగ. ఇక సెలవు మరి.

- కాశీనాధుని రాధ

# తెలుగు భాషా, సాహిత్యాల అభ్యున్నతికి సమిష్టి కృషి-

## నాలుగవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు కాంక్ష, బ్రిడ్జ్‌వాటర్, న్యూ జెర్సీ

అధోగతి పాలైన తెలుగు భాష, సాహిత్యాలకు పునఃప్రాభవం తెచ్చేందుకు ఆంధ్రదేశంలోనూ, బయటా ఉన్న తెలుగు భాషాభిమానులు సమగ్ర వ్యూహంతో సమాయత్తం కావాలని ఆంధ్రభూమి సంపాదకులు శ్రీ ఎం.వి.ఆర్. శాస్త్రి ఆకాంక్షించారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు, స్థానిక తెలుగు కళా సమితి వారి ప్రోద్బలంతో, ఆటా, తానా వారి సహకారంతో గత అక్టోబర్ 9-10 తారీకులలో, అమెరికా, కెనడాలలో అనేక నగరాల నుండి ఇంచుమించు 150 మంది పాల్గొని, ఎంతో విజయవంతంగా నిర్వహించబడిన నాలుగవ అమెరికా తెలుగు సాహితీ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. సదస్సు కన్వీనర్ డా. జనని కృష్ణ, తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ శీతాల రామకృష్ణ స్వాగత వచనాలతో ప్రతిష్ఠాత్మకమైన ఈ సదస్సు అక్టోబర్ 9 (శనివారం) ఉదయం ప్రారంభించబడింది. అమెరికాలో ఉన్న తెలుగు రచయితలు తమ సృజనాత్మక రచనలనీ, తెలుగు సాహిత్యంపై తమ అభిప్రాయాలనీ నలుగురితోటీ పంచుకోవడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యమని తమ స్వాగతోపన్యాసంలో డా. జననీ కృష్ణ విశదీకరించారు.

ఈ సందర్భంలో వంగూరి ఫౌండేషన్ వారి 9వ ఉత్తమ రచనల పోటీలో (తారణ నామ ఉగాది) గెలుపొందిన రచయితలకు అవార్డులు, పురస్కార ప్రదానం, "అమెరికా తెలుగు కథానిక (8వ సంకలనం), "కళాప్రపూర్ణ" డా. అవసరాల అనసూయా దేవి రచించిన "నేనూ - నా రచనలూ" ( వంగూరి ఫౌండేషన్ వారి ప్రత్యేక ప్రచురణలు), డా. శాంతి శారదా పూర్ణ రచించిన "శరజ్ఝరి" కవితా సంకలనం, శ్రీ వీరమనేని గిరిధర్ రచించిన "Enjoy the Journey" ఇంగ్లీషు కథల సంకలనం పుస్తకాల విష్కరణ శ్రీ శాస్త్రిగారి చేతుల మీదుగా జరిగాయి.. ఈ సభకు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన శ్రీమతి కె. రామలక్ష్మి (సుప్రసిద్ధ రచయిత్రి, సాహిత్యవేత్త, ఆరుద్రగారి సతీమణి), శ్రీ జొన్నలగడ్డ రాజగోపాల రావు మరియు రామలక్ష్మి, ("వసుంధర" కలం పేరుతో తెలుగు సాహిత్యరంగంలో లబ్ధప్రతిష్ఠులైన దంపతులు), "కళాప్రపూర్ణ" డా. అవసరాల (వింజమూరి) అనసూయాదేవి (సుప్రసిద్ధ జానపదగాయని, భావగీతాల వరవడికి ఆద్యులు, సంగీత దర్శకురాలు, రచయిత్రి), శ్రీ గోటేటి శ్రీరామారావు, (ప్రపంచ తెలుగుల మానస పత్రిక "ప్రముఖాంధ్ర" సంపాదకులు, ప్రముఖ రచయిత) శ్రీమతి సరోజా శ్రీశ్రీ, (సుప్రసిద్ధ రచయిత్రి, గాయని, 'మహాకవి' శ్రీశ్రీగారి సతీమణి)లను విశిష్టంగానూ, కుమారి తెలుగు శిరీష (హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పిహెచ్.డి చేస్తున్న విద్యార్థి) ని ప్రత్యేకంగానూ వంగూరి చిట్టెన్ రాజు సభకు పరిచయం చేశారు. అమెరికాలో ఉన్న తెలుగు మహిళా రచయితల రచనలను వివిధ కోణాల్నుంచీ పరిశీలించి, డయస్పోరా తెలుగు సాహిత్యాన్ని ఇతర సాహిత్యాలతో పోల్చి ఒక సమగ్ర పరిశీలనాత్మకమైన నివేదిక తయారు చెయ్యడం కుమారి శిరీష డాక్టరేట్ పథకమనీ, అమెరికా తెలుగు సాహిత్యంపై భారతదేశంలో జరుగుతున్న ఈ మొట్టమొదటి రిసెర్చ్ ప్రణాళికలో వంగూరి ఫౌండేషన్ వారు విషయ సేకరణలోనూ, ఆర్థికంగానూ తగిన సహాయం అందిస్తున్నట్టు శ్రీ చిట్టెన్ రాజు ప్రకటిస్తూ, ఈ ప్రణాళికలో అమెరికా మహిళా రచయిత్రుల తోడ్పాటును అర్థించారు.

అనంతరం శ్రీ శాస్త్రిగారిని తనదైన శైలిలో శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణగారు పరిచయం చేశారు. ప్రారంభోపన్యాసం చేస్తూ తేనెలొలుకు తెలుగు భాష దివ్యంగా వెలిగిపోతున్నదని సాంస్కృతిక వేదికల మీద ఎవరు ఎన్ని శుష్కప్రియాలు పలికినా, వాస్తవానికి తెలుగు భాషకు స్వరాష్ట్రంలోనే ఆదరణ కరువైందనీ, ప్రభుత్వాల అసంబద్ధ, అనర్థక విద్యావిధానాలవల్ల తెలుగు కుటుంబాలలోనే మాతృభాష పట్ల మమకారం లోపించిందనీ శ్రీ శాస్త్రి అభిప్రాయపడ్డారు. భాషను, సంస్కృతిని, వారసత్వాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాల్సి ఉందని ఆయన హితవు పలికారు. అయితే సమాజంలో ఎవరికీ ఇది పెద్దగా పట్టకపోవడం వల్ల తెలుగు భాష దారుణ దురవస్థ పాలైందని ఆయన - వేదన వ్యక్తం చేశారు. ప్రతీ సాహితీ ప్రక్రియలోనూ దిగ్గజాలవంటి మహామహులతో ప్రపంచంలో మరే ఇతర భాషకూ తీసిపోని అత్యుత్తమ సాహితీ స్థాయిలో 20వ శతాబ్దపు తెలుగు సాహిత్యం సగర్వంగా వెలిగిపోయిందని అన్నారు. అయితే తెలుగు సాహిత్యం క్రమేణా వాసి తగ్గి, నీరసించి, శతాబ్దం చివరిలో పతనోన్ముఖమైందని ఆయన వేదన వెలిబుచ్చారు. ప్రస్తుత కాలానికి తగినట్లుగా ఆలోచించి, ఈ తరాన్ని - ఆకట్టుకునే ఉత్తమ రచనలు చేసే ప్రతిభావంతుల సంఖ్య నానాటికీ తగ్గిపోతోందని శ్రీ శాస్త్రి విమర్శించారు. సాహిత్య ప్రమాణాలు పడిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయనీ, వాటిని సాకల్యంగా అర్థం చేసుకుని ఉత్తమ సాహిత్య సృష్టికి అనువైన పరిస్థితులను కల్పించి, రచయితలకు స్ఫూర్తినిచ్చి ప్రోత్సహించేందుకు బృహత్ ప్రణాళిక అవసరమని ఆయన అన్నారు. ఇందుకు అమెరికాలోని తెలుగు భాషాభిమానులు చేయాల్సింది చాలా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంచుమించు నలభై నిముషాల సేపు అనర్గళంగా సాగిన శ్రీ శాస్త్రిగారి ప్రారంభోపన్యాసం సభికులను ఆకట్టుకుంది.

తదనంతరం శ్రీ పెమ్మరాజు వేణుగోపాల రావు గారు కాలిఫోర్నియా నివాసులైన సుప్రసిద్ధ అమెరికా తెలుగు రచయిత శ్రీ వేమూరి వెంకటేశ్వర రావు గారిని కీలకోపన్యాసకులిగా సముచిత రీతిలో పరిచయం చేశారు. డా. వేమూరి వెంకటేశ్వర రావు గారు తన కీలకోపన్యాసంలో తెలుగు సాహిత్యంతో తన వ్యక్తిగత సాంగత్యాన్ని ముందుగా విపులీకరించి, అమెరికాలో తెలుగు సంస్థలు తెలుగుభాషా, సాహిత్యాలకు చేస్తున్న సేవలూ, అవలంబిస్తున్న పద్ధతులలో ఉన్న మంచీ చెడులు నిశితంగా విశ్లేషించారు.

శనివారం భోజన విరామానంతరం, సాహితీగోష్ఠులు ప్రారంభం అయ్యాయి. "ఆదికవి నన్నయ వేదిక" పేరిట జరిగిన తొలి సాహితీ గోష్ఠికి అప్పాజోస్యుల సత్యనారాయణ సమావేశకర్తగా వ్యవహరించి సభను రక్తికట్టించారు. "తెలుగు సాహిత్యంపై సంస్కృత కవుల ప్రభావం" అనే అంశంపై కాశీనాధుని మహేశ్వర ప్రసాద్, 'పోతన భాగవతంలోని సంగీత ధార" అనే అంశంపై శారదా పూర్ణ

శొంఠి, "పాత్రలు ప్రవేశ పెట్టడంలో విశ్వనాధవారి శిల్పం" అనే అంశంపై అప్పాజోస్యుల సత్యనారాయణ సాధికారంగా ప్రసంగించగా, "తెలుగులో చమత్కార సాహిత్యం" పై ధూళిపాళ మహదేవమణి తన ప్రసంగంతో సభికులను రంజింపజేశారు.

"బుచ్చిబాబు వేదిక" పేరిట జరిగిన సాహితీ గోష్ఠికి కలశపూడి వసుంధర, విజయలక్ష్మి రామకృష్ణన్ సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ప్రసిద్ధ రచయిత్రి కె. రామలక్ష్మి 20వ శతాబ్దంలో నవలా సాహిత్యపరిణామాలను కూలంకషంగా చర్చించారు. వసుంధర కలం పేరుతో ప్రసిద్ధులైన జొన్నలగడ్డ రాజగోపాల రావు-రామలక్ష్మి దంపతులు కథ వ్రాయడంలోని మెళకువలు, వివరించగా, మంచి పాఠకుడు కథ చదివే తీరును వంగూరి చిట్టెన్ రాజు విశదీకరించారు.. వంగూరి ఫౌండేషన్ గౌరవ సంపాదకులైన పెమ్మరాజు వేణుగోపాల రావు కథను పూరించే పోటీ నిర్వహించారు.

రోజుకొక సారి చొప్పున రెండు తడవలు జరిగిన జరిగిన స్వీయ రచనా పఠనం వేదికలు చెరుకూరి రమాదేవి, శ్యామల దశిక గారి నిర్వహణలో రసవత్తరంగా జరిగాయి. శొంఠి శారదా పూర్ణ, వైదేహి శశిధర్, ఉప్పల అనంత సుధాకర్, చెరుకూరి రమాదేవి, శ్యామల దశిక, రమనాథ్ కందాళ, జి.వి.ఆర్.కె, శర్మ, వంగూరి చిట్టెన్ రాజు, కలశపూడి శ్రీనివాసరావు, కలశపూడి వసుంధర, మస్తాన్ రెడ్డి, ఇంద్రాణి పాలపర్తి, పట్టిసపు రాధా మహాలక్ష్మి, తమ్మర శేషగిరి రావు, చిలుముల శాంతికుమార్, మాచిరాజు వెంకట రత్నం, సముద్రాల బాబూరావు, వీరమనేని గిరిధర్ మొదలైన వారు తమ తమ రచనలు వినిపించారు. సుప్రసిద్ధ కవి విన్నకోట రవిశంకర్ చదివిన ఆధునిక కవితా రీతులపై ప్రసంగం చాలా ఉన్నత స్థాయిలో ఉండి, ప్రసంగానికి ఇంకా సమయం కేటాయించి ఉంటే బావుణ్ణనిపించింది. పరిణం శ్రీనివాస రావు గారి ప్రసంగం, సభికులకి ఇచ్చిన సలహాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పెమ్మరాజు వేణుగోపాల రావు నిర్వహించిన "20వ శతాబ్దంలో తెలుగు సాహిత్యం -మీ పై వ్యక్తిగతంగా సాహిత్య ప్రభావం" అనే ఆసక్తికరమైన చర్చా సదస్సులో చెరుకుపల్లి నెహ్రూ, రాజా కరణం, దామా వెంకయ్య, భోగరాజు కేశవ కృష్ణ వేమూరి వెంకట రామనాధం, తిపిర్నేని తిరుమల రావు మొదలైన వారు పాల్గొన్నారు. ఈ సదస్సు నిర్వాహకులలో ముఖ్యులైన భావరాజు మూర్తి నిర్వహణలో వినోద కార్యక్రమం తో మొదటి రోజు సదస్సు ముగిసింది. సభానంతరం న్యూ జెర్సీ తెలుగు కళా సమితి వారు అందరికీ విందుభోజనం ఏర్పాటు చేశారు.

రెండవ రోజు, ఆదివారం ఉదయం ఫలహారాల అనంతరం "శ్రీశ్రీ వేదిక" తో సాహితీ గోష్ఠులు కొనసాగాయి. వైదేహీ శశిధర్, జి.వి.ర్.కె.శర్మ సమర్థవంతంగా నిర్వహించిన ఈ వేదికలో "కళాప్రపూర్ణ" అనసూయా దేవి జానపదగేయాలలో సాహిత్యం గురించి సాధికారంగా ప్రసంగించగా, సరోజా శ్రీశ్రీ మహాకవితో తన అనుబంధాన్ని, ఆయన కవితలో విశిష్టతని సభికులతో పంచుకున్నారు. తిలక్ కవిత్వంపై వైదేహి శశిధర్ చేశిన విశ్లేషణ ఎంతో సముచితంగా ఉంది. కలశపూడి శ్రీనివాస రావు నిర్వహణలో "ప్రవాసంలో తెలుగు సాహిత్యం" వేదికలో ప్రముఖాంధ్ర" సంపాదకులు గోటేటి శ్రీరామారావు "మాతృ, భాతృ సాన్నిహిత్యాన్ని, తన అమెరికా అనుభవాలని రంగరించి చక్కటి ప్రసంగం చేశారు. ఈ సభలో పాల్గొనే నిమిత్తం ఇండియానుంచి ప్రత్యేకంగా వచ్చిన తెలుగు యూనివర్శిటీ ప్రొఫెసర్, అంతర్జాతీయ తెలుగు కేంద్రం అధినేత డా. తిరుమల గౌరీశంకర్ మాట్లాడుతూ, అమెరికాలో తెలుగు సంస్థలు ఈ కేంద్రం ద్వారా తెలుగు విశ్వవిద్యాలయంతో అనుబంధం పెట్టుకుని, తెలుగును కాపాడుకుందామనే ఏకలక్ష్యంతో సాగుతున్న మనందరం ఒకటి కావాలనీ, తెలుగు వెలుగు ప్రపంచ పరివ్యాప్తం కావాలని పిలిపునిచ్చారు. ఈ ఆశయాలకి అనుగుణంగా, డా. శొంఠి శారదా పూర్ణ గారి ఆధ్వర్యంలో షికాగో మహా నగరంలో తెలుగు అధ్యయన కేంద్రం స్థాపించబడిందని ప్రకటించారు. కేంద్రానికి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.వి. సుబ్రమణ్యం ఛైర్మన్ గానూ, డా. శొంఠి శ్రీరాం వైస్ ఛైర్మన్ గానూ, షికాగోకి చెందిన యలవర్తి రామరాజ భూషణుడు, కోలవెన్ను కృష్ణయ్య, అట్లాంటా నుండి శేషు శర్మ, పెమ్మరాజు వేణుగోపాలరావు, హ్యూస్టన్ నుండి వంగూరి చిట్టెన్ రాజు, సిన్సిన్నాటి నుంచి పప్పు రామారావు, సాన్ - ఆన్టోనియో నుండి చింతపల్లి మీనాక్షి సభ్యులుగా ఎన్నికయ్యారని అధికారక ప్రకటన చేశారు. అమెరికాలో పిల్లలకి తెలుగు నేర్పడం ఎలా అనే అంశంపై న్యూ జెర్సీలో సమర్థవంతంగా తెలుగు స్కూలు నిర్వహిస్తున్న కొవ్వలి గోపాల కృష్ణ అనేక వివరాలను, సూచనలు సభికులకి అందజేశారు.

రెండవ రోజు మధ్యాహ్న విరామానంతరం "టెక్నాలజీ వేదిక" ను నిర్వహించిన ఉప్పల అనంత సుధాకర్ తెలుగు సాఫ్ట్‌వేర్ పై సమగ్రమైన నివేదిక సమర్పించారు. కలశపూడి శ్రీనివాసరావు తెలుగు సాహిత్యానికి సాధికార సూచన ప్రణాళిక లో సాధించిన ప్రగతి, సాధక బాధకాలూ క్లుప్తంగా వివరించారు. శ్రీ ఎం.వి.. ఆర్ శాస్త్రి సభికుల కోరికపై మరొక సారి ప్రసంగిస్తూ, రెండు రోజులు ఉన్నత స్థాయిలో జరిగిన నాలుగవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు లక్ష్యాలను అధిగమించిందనీ, తెలుగు భాషనీ, సాహిత్యాన్నీ కాపాడుకునే విషయంలో అమెరికాలో తెలుగు రచయితలకీ, తెలుగు సంఘాలకీ "ఆంధ్రభూమి' సహాయం ఎప్పుడూ ఉంటుందనీ హామీ ఇచ్చారు. మన భాషాభివృద్ధికి భారత దేశంలో ఉన్న రాజకీయ, సామాజిక పరిస్థితుల దృష్ట్యానూ విద్యా విధానాల దృష్ట్యానూ అమెరికా తెలుగు వారే తగిన వారని శ్రీ శాస్త్రి అభిప్రాయపడ్డారు.

సదస్సులో ఆఖరి భాగంగా రెండు రోజులపాటు సభలో జరిగిన అన్ని విశేషాలని పెమ్మరాజు వేణుగోపాల రావు క్రోడీకరిస్తూ, అమెరికా తెలుగు సాహితీవేత్తల సాంఘిక, నైతిక, సారస్వత పరమైన బాధ్యతలను అందరికీ గుర్తు చేశారు. ముందు రోజు నిర్వహించబడిన కథాపూరణ పోటీలో ఉప్పల అనంత సుధాకర్ విజేతలయ్యారు. న్యూ జెర్సీ రాష్ట్ర శాసన సభ్యులు శ్రీ చివుకుల ఉపేంద్ర సతీసమేతంగా ఈ తెలుగు సదస్సులో పాల్గొనడం ఒక ప్రత్యేక విశేషం. ఈ సదస్సులో అనేక మంది రచయితలు, ప్రచురణ కర్తలు పుస్తక విక్రయ శాలలో పాల్గొని అధిక సంఖ్యలో పుస్తకాలు విక్రయించారు.

నాలుగవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు దిగ్విజయంగా నిర్వహించిన జనని కృష్ణ (కన్వీనర్), భావరాజు మూర్తి, కలశపూడి శ్రీనివాస రావు, సంధాన కర్త వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు అభినందనీయులు. ఈ సదస్సులో విడుదల చేయబడిన పుస్తకాలు, సదస్సులో జరిగిన ఉపన్యాసాలు, స్వీయ రచనలతో కూడి త్వరలోనే ప్రచురించబడుతున్న సభా విశేష సంచిక కావలిసిన వారు rvanguri@wt.net కు ఈ-మెయిల్ పంపించండి.

# నాల్గవ తెలుగు సాహితి సదస్సు : నా అనుభవం

శ్యామలా దేవి దశిక, నార్త్ బ్రన్స్‌విక్, న్యూజెర్సీ

తెలుగు కళాసమితి వారి ఆధ్వర్యములో జరిగిన వంగూరి ఫౌండేషన్ వారి నాల్గవ తెలుగు సాహితి సదస్సుకు హాజరైన నేను ఈ ఉత్తరం రాయకుండా వుండలేకపోతున్నాను. ఆదివారం సాయంకాలం మేము ఇంటికి రాగానే రెండు రోజులుగా మా మొహం చూడని మా అమ్మాయి నా దగ్గరకువచ్చి 'సో, హౌ వాస్ ఇట్?' అని చాలా కుతూహలంగా ప్రశ్నించింది. ఇక మా అమ్మాయి అడిగిందే చాలని ఒక గంట సేపు సదస్సు రెండు రోజులు ఎంత బావుందో ఎంతగా ఆనందిచామో చెప్పాను!

వక్తలందరు చక్కని తెలుగులో అనర్గళంగా మాట్లాడి వారి సాహితి విజ్ఞాన ప్రతిభా కిరణాలతో ఆడిటోరియమ్‌ని శోభాయమానంగా ప్రకాశింపచేసారు. కాని మన సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల ఆందోళనా మబ్బులు అప్పుడప్పుడు కమ్ముకొచ్చాయి. వెనువెంటనే వాద ప్రతివాదనలతో రకరకాల ఆలోచనా మెరుపులతో పాటు, అభిప్రాయబేధాల ఉరుములు కూడా వినిపించాయి. ఇంతలోనే హాస్యపు జల్లులు కురిసి అందర్నీ పరవశింపజేసాయి!

రామలక్ష్మీ ఆరుద్రగారు, సరోజని శ్రీశ్రీగారు, వింజమూరి (అవసరాల) అనసూయగార్ల అభిప్రాయాలు, అనుభవాలు వింటుంటే ఎంతో అమూల్యంగా అనిపించాయి. వైదేహి శశిధర్ గారు కవిత్వం, వాటి లక్షణాలు గురించి ఎంతో లోతుగా చక్కటి భావంతో మాట్లాడిన తీరు, కవిత గురించి ఏమి తెలియని, పెద్దగా ఆసక్తి కూడా లేని నాలాంటి వారిని సైతం ఆకట్టుకొన్నది.

చాలాకాలంగా తెలుగు కార్యక్రమాలకు వెళ్ళాలన్న ఆసక్తి బాగా తగ్గిపోయింది. దానికి కారణం కొంత వయస్సు పైపడటం కావచ్చు!. కానీ చాలారోజులు తర్వాత ఆడవాళ్ళు పట్టు చీరలు - నగల గురించి, మగవారు రాజకీయాలు - వుద్యోగాల గురించి మాట్లాడుకోకుండా అందరు కలసి కార్యక్రమం తిలకించడం చూసాను. ఎటువంటి రణగొణ ధ్వని లేకుండా పదేసి నిమిషాలకు ఒకసారి 'ఉదారంగా విరాళాలు ఇవ్వండి' లాంటి ప్రకటనలు లేకుండా, పని వున్నవారు లేనివారు స్టేజి మీదకు వెళ్ళి హడావిడిగ తిరగడం లాంటివి లేకుండా కార్యక్రమం జరగడం చూసి ఆనందంతో పాటు ఆశ్చర్యం కూడా వేసింది. వచ్చిన వారిలో సగం మందికి పైగా బయట నిల్చోకుండా, పిల్లల పరుగులు లేకుండా ఆడిటోరియంలో వున్నవారు నిశ్శబ్దంగా, శ్రద్ధగా కార్యక్రమాన్ని ఆనందించటం చూసాను.

జాతీయ స్థాయిలో నిర్వహించిన సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాల్లో ఆడంబరతకు, ఘన సత్కారాలకు, డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ఏ ఇతర సంఘాన్ని కించపరచకుండా, నిరాడంబరంగా కానీ నిండుగా జరిగిన కార్యక్రమాన్ని చూడడం, ఇన్నేళ్ళలో నాకు ఇదే ప్రధమ అనుభవం. కార్యక్రమానికి ఎక్కువమంది రాలేదని కొందరు బాధపడుతుంటే 'వాళ్ళు రాకపోతే ఏంపోయింది, వున్న మనం చక్కగా ఆనందిద్దాం' అన్న చిట్టెన్ రాజు గారి మనస్తత్వం నాకు చాలా నచ్చింది. ఎందుకంటే, క్వాంటిటీ కంటే క్వాలిటీకే ప్రాముఖ్యత ఇవ్వాలనుకునే వారిలో నేనూ ఒకదాన్ని. అక్కడకు వచ్చిన వక్తలు శ్రోతలు అందరు మన మాతృ భాషాభిమానులే. కాలక్షేపానికి వచ్చిన వారెవ్వరు నాకు కనిపించలేదు. మన తెలుగు భాషా ప్రియులు, సాహిత్య ప్రియులైన శ్రీకిడాంబి రఘునాధ్ గారికి ఈ కార్యక్రమాన్ని అంకితం చేయడం ఎంతో సమంజసంగా వుంది.

ఇండియా వదలి వలస వచ్చి ఎన్నో ఏళ్ళ కిందట ఇక్కడ స్థిరపడ్డ మనం, ఇండియాలో స్థిర నివాసం చేస్తూ ఇక్కడకు అతిధులుగా వచ్చిన వారితో సాహితీ సదస్సులో కలిసి మాట్లాడుకున్నాం, మన భావాలను వెల్లడించుకున్నాం, మన ఆలోచనలను వారితో పంచుకున్నాం. కానీ ఇక్కడ పుట్టిపెరిగిన యువతరాన్ని ప్రతిబింబించే ప్రతినిధులు ఎవ్వరూ లేక పోవడం గమనించాను. మన పిల్లలు తెలుగు మాట్లాడరని, రాయడం, చదవడం రాదని మనందరికి వున్న బాధ వెలితి గురించి నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు.

కాని కొంతమంది పిల్లలు తెలుగు తెలిసిన వారు వున్నారు. చక్కగ తెలుగులో మాట్లాడ గలగటమే కాక చదవటం, రాయడం వచ్చినవారు అతి కొద్దిమందే అనుకోండి, కాని వున్నారు. అలాగే తెలుగు చదవడం, రాయడం రాకపోయినా చక్కని తెలుగులో మట్లాడగలిగిన పిల్లలు చాలామంది వున్నారు. ఇంక శొంఠి శారదా పూర్ణ గారు చెప్పినట్లు సంగీత, నాట్య కళలలో మంచి స్థాయికి చేరుకున్న పిల్లలు తెలుగు మాట్లాడక పోయినా 'తెలుగులోనే' ఆలోచించే పిల్లలు ఎంతోమంది వున్నారు.

మన తెలుగు భాష గురించి వారి అభిప్రాయాలు, వారి ఉద్దేశ్యాలు, వారి అనుభవాలు కూడా వినగలిగితే బావుంటుందని నా అభిప్రాయం. భాష ఎంత గొప్పది అనుకున్నా అది ఒక పరికరం మాత్రమే అని నా ఉద్దేశ్యం. ఆ భాషా ద్వారా వెలిబుచ్చే అభిప్రాయాలకు, ఆలోచనలకు, ఉద్దేశ్యాలకే కదా అసలు విలువ. మన యువతరాన్ని కూడా ప్రోత్సహించి తగిన రీతిలో వారికి కూడా అవకాశం ఇస్తే బావుంటుదని నా అభిప్రాయము, సూచన.



PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

## DR. VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board Certified Pediatrician and Associate Professor of Pediatrics at UMDNJ

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

*Dedicated & Experienced Associates*
Dr. LOVELY MATHEW,
Dr. SHARADA GOWDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospitals |
| Edison: | John F Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg Regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and Evening Hours).*
*Sunday: 9 AM - 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian languages*

# Bayshore Ophthalmology, LLC



**SUREKHA COLLUR, MD, FRCS**
Board certified ophthalmologist
**Fellowship trained in Glaucoma**

**ANTHONY J. MICALE, MD**
**Pediatric eyecare**

**GEORGE KNEISSER, MD**

Comprehensive eye exams
Cataract surgery; small incision, no stitch surgery
Glaucoma surgery
Laser surgery
Eyelid surgery
Diabetic eye exams
Contact lenses
Onsite optical shop

***New Introductory LASIK Offer!!!***

Most insurance plans accepted
Evening hours and Saturdays available
Appointments available at two locations:

721 North Beers Street
Holmdel, NJ 07733
**(732) 264-6464**

620 Shrewsbury Ave
Tinton Falls, NJ 07701
**(732) 842-2288**

**www.bayshoreophthalmology.com**

**Pediatric and Adolescent Care Associates**

## Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

On site lactation nurse consultant services offered by

**Patricia Ellis, RN, MA, IBCLC**

Bridgewater Office Complex
676 Route 202-206 North, Building 2, Bridgewater, New Jersey
(Located 1.5 miles south of Sri Venkateswara (Balaji) Temple)

Call for daytime, evening, or weekend appointments (908) 927-1155

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation, Most insurance plans accepted

Attending Pediatrician at:
Robert Wood Johnson University Hospital – New Brunswick, NJ
St. Peter's Medical Center – New Brunswick, NJ
JFK Medical Center – Edison, NJ
Somerset Medical Center – Somerville, NJ
Muhlenberg Regional Medical Center – Plainfield, NJ

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

# స్థిత ప్రజ్ఞుడు

-చల్లా సత్యవతి, మటావన్, న్యూజెర్సీ

ఆ రోజు కాత్యాయిని పుట్టినరోజు. ఉదయాన్నే లేచి తలారా స్నానం చేసి, ముందు రోజు సర్‌ప్రైజ్‌గా భర్త బహూకరించిన లేతాకు పచ్చ చీర కట్టుకుని, పెరట్లో పూసిన రకరకాల పూలను కోసి, తన యిష్ట దైవమైన లలితాదేవిని సహస్రనామాలతో అర్చించి, పళ్ళు, పాయసం నివేదన చేసింది. మంత్రపుష్పం చదివి హారతిచ్చి, గంట వాయిస్తూంటే భర్త ప్రవేశించగా దంపతులిద్దరూ నమస్కరించి భక్తిగా హారతిని కళ్లకద్దుకున్నారు. శివరాంలోనికెళ్లి కాఫీ కప్పులు తీసికొనివచ్చి బల్లపై పెట్టి నవ్వు ముఖంతో "హాపీ బర్త్ డే కాత్యాయనీ! కంగ్రాట్యులేషన్సు" అంటూ మనస్ఫూర్తిగా అభినందించి భార్య ప్రక్కనే కూర్చున్నాడు. కాత్యాయిని చిరునవ్వుతో థాంక్సు చెప్పి భర్త అందించిన గ్రీటింగు కార్డు అందుకుని కుతూహలంతో పరికించసాగింది. అందమైన రెండు చిలకలు పచ్చగా పండిన పండును పంచుకుని తింటున్నాయి. గుబురుగా పెరిగిన మామిడిచెట్టు దోరకాయలతోను, అర మగ్గిన పళ్లతోను నిండుగా వుంది.. అద్భుతమైన రంగుల సమ్మేళనంతో వున్న డిజైను ఆమెకు చాలా నచ్చి భర్తను మెచ్చుకొన్నది. ఇద్దరు కాస్సేపు టి వి ప్రోగ్రాములు చూసారు.

"మన సుపుత్రులు ఉదయాన్నే నాకంటే ముందుగానే శుభాకాంక్షలు చెప్తారనుకున్నాను. తీరిగ్గా సాయంకాలం చేసి మాట్లాడుతారులే" అని "ఇవాళ పెద్ద వంటలు అవీ పెట్టుకోకు. సింపుల్‌గా లంచ్ చేద్దాం. నీ కిష్టమైన సంగీతం వింటూ సంతోషంగా గడుపు. నేను రాజారావింటికెళ్లి కాస్సేపు కూర్చుని త్వరగా వచ్చేస్తాను. మినర్వాలో మంచి పిక్చరు వచ్చిందంటున్నారు."

ఇంతలో ఫోను మ్రోగితే కాత్యాయిని సంభ్రమంగా హలో అనగానే శివరాం చిన్ననాటి మిత్రుడు రామారావు గారు ఢిల్లీనుండి పిలిచారు. అరగంటసేపు ఇద్దరూ మహదానందంగా కబుర్లు చెప్పుకున్నారు. వీరిద్దరూ కాలేజీ చదువుదాకా కలిసే చదువుకున్నారు. రామారావుగారు ఢిల్లీలో మంచి పొజిషన్ లోనే వున్నారు. రామారావు బంధువుల యింట్లో ఈ దివారం వివాహం ఉందట అందుకని మనవూరు వస్తున్నట్లు చెప్పాడు. కనీసం రెండు రోజులైనా మనింట్లో వుండేలాగరమ్మని గట్టిగా చెప్పాను. నామాట కాదనడు. బుధవారం బయలుదేరి వస్తానని చెప్పాడు. అని సంతోషంగా చెప్తూ భార్యవైపు తిరిగితే, ఆమె అసలు గదిలోనే లేదు.

మధ్యాహ్నం లంచ్ చేయగానే కాస్సేపు విశ్రాంతి తీసుకుని రాజారావింటికి బయలుదేరుతున్న భర్తను చూసి కాత్యాయిని మౌనంగా వుండిపోక తప్పలేదు. పనులన్నీ పూర్తి చేసుకుని భర్త కోసం ఎదురుచూస్తుండగా పెద్దకొడుకు ప్రభాకర్ ఫోను వచ్చింది. ముక్తసరిగా రెండు మాటల్లో శుభాకాంక్షలు చెప్పి "కార్డు పంపుదామనుకున్నాం. మరిచిపోయం. ఏమీ అనుకోకమ్మా, మేమిద్దరం ఎంత బిజీయో నీకు తెలుసు కదా. అందులో ఈ వేళ సాయంత్రం మంచి డాన్సు ప్రోగ్రాం వుంది. బయలుదేరే వేళయింది. లత తర్వాత మాట్లాడుతుంది." అని హడావుడిగా ఫోను పెట్టేశాడు. అమెరికాలో వున్న చిన్న కొడుకు యింకా బిజీకదా! రీసెర్చిలో అసలు టైముండదు అంటాడు. ఈరోజు మరచిపోయుంటాడు, చిన్నప్పుడు ప్రాణంలో ప్రాణంగా వుంటారు. ఈ పిల్లలు ఎంతగా మారిపోతారో అనుకుంటూ వాచీచూడగా ఆరుగంటలు ఏనాడో దాటిపోయింది ఇంకేం బయటకు వెళ్తాం అని నిరాశగా బల్ల మీదున్న పత్రికలు సర్దసాగింది.

కాత్యాయినికి జీవితంలో ఏలోటూ లేదు. ప్రేమించే భర్త, పెద్ద చదువులు చదివిన ఇద్దరు కొడుకులు ముద్దులొలికే మనుమరాలు ఉన్నారు. అన్ని సదుపాయాలు వున్న ఇల్లు, అంతోయింతో బాంకు బాలన్సు అన్నీవున్నా ఆమెకేదో అసంతృప్తిగా వుంటూ వుంటుంది. తన స్నేహితురాలు వైదేహి వాళ్ళకి వున్నంత పెద్ద బంగళా లేదనో, మనోరమకి లేడీస్ క్లబ్బులో వున్నంత పరపతి తనకు లేదనో ఇలాంటి భావాలు ఆమెను శాంతిగా వుండనీయవు. ఇంతలో వీధిలో ఆమెకు చిరపరిచితమైన కంఠం వినిపించగానే సటుక్కున లేచిగేటు తీసుకుని అతన్ని అంతదూరాన్నించే చూసి గుర్తించగానే పిలుచుకువచ్చింది. అతను రంగయ్య తాత. తన పిల్లలు అలాగే పిలిచేవారు. ప్రతివారం బఠాణీలు, వేరుసెనగపప్పు యిలాంటి పిల్లల చిరుతిండి సరుకులు తెచ్చి, అమ్ముకునేవాడు. ప్రభ, సుధ పరుగునవెళ్ళి అతన్ని పిలుచుకు వచ్చి కబుర్లు చెప్పేవారు. అతను కూడా పిల్లలతో ఆ-ప్యాయంగా మాట్లాడుతూ, వారికి కావలసివన్నీ కొలిచియిచ్చేవాడు. ఈ మధ్య ఎందుకో అసలు కనిపించటంలేదు. రంగయ్య మంచిఎండలో తిరుగుతున్నందువలన బాగా అలసిపోయి ఆమెను గుర్తు పట్టలేక పోయాడు. కాత్యాయిని కలగ జేసుకుని, "అబ్బాయిలిద్దరూ ప్రతివారం నీ దగ్గరున్న సరుకులు కొనేవారు కదా మరచిపోయావా?" అనగానే "అవునమ్మా ఇపుడు గుర్తొకొచ్చింది. పెద్దవాణ్ణి కదా ఏమీ అనుకోకండి ఎన్నాళ్లో అయింది తమరిని చూసి, బాబులు బాగున్నారా అమ్మా! పెద్ద చదువులు చదివి, ఉద్యోగస్తులై వుంటారు. అపుడు మీయింట్లో తెల్లటి బొచ్చుకుక్క వుండేది. ఎంతో ముద్దుగా దగ్గరకు వచ్చేది. అవతల వీధిలో వుండగానే నా గొంతుపసిగట్టి నన్ను లాక్కొచ్చేది." అన్నాడు.

"ముందు అరుగు మీద కూర్చుని విశ్రాంతి తీసుకో. ఈ చల్లటి మజ్జిగ త్రాగితే నీకు కాస్త శక్తి వస్తుంది అపుడు మాట్లాడుకుందాము", రంగయ్య - ఆమె అందిచిన చల్లటి మజ్జిగ ఆప్యాయంగా త్రాగి, ముఖం తుడుచుకుని అలసటగా గోడకు చేర్ల బడ్డాడు.

"మా బాబులిద్దరూ గుర్తునారన్నమాట. పెద్దబాబు సుధాకర్ బొంబాయిలో వుంటున్నాడు. వాడికీ, వాడి భార్యకీ కూడా పెద్ద వుద్యోగాలే. చిన్నవాడు ప్రభాకర్ అమెరికాలో పెద్దచదువు చదువుతున్నాడు." కాత్యాయిని గొంతులో గర్వరేఖ మెరిసింది. రంగయ్య ముడతలుపడ్డ ముఖం ఆనందంతో విప్పారింది. అతన్ని గురించి తానేమీ అడగలేదన్న సంగతి స్ఫురించి, "చాలా

రోజులనుండి కనబడటంలేదు. వూరు వదలి వెళ్లిపోయావేమో అనుకున్నాను. అవునూ! నీకో కొడుకుండేవాడు కదా! పేరు రాంబాబు కదూ! నీతో అప్పుడప్పుడు వస్తూండేవాడు. పిల్లలు ముగ్గురూ ఆడుకునేవారు. పెద్దవాడై ఏదైనా ఉద్యోగంలో వున్నాడా? ఈ పెద్దతనంలో నిన్ను చూసుకోనక్కరలేదా? ఇంత కష్టపడుతున్నావు యిపుడుకూడా" అని జాలిగా చూస్తూ అడగగా రంగయ్య పేలవంగా చిన్న నవ్వు నవ్వి "తమరన్నట్లు నాకొడుకు నన్ను బాగానే చూసుకునేవాడమ్మా. అంతటి బుద్ధిమంతుడే కాని దేవుడే వాణ్ణి పిలుచుకొపోయాడు. పది క్లాసులదాకా చదివాడు. అదేదో మెకానిక్ ట్రెయినింగు కూడా అయ్యాడు. పట్నంలోని షాపులో నౌకరీ దొరికింది. మంచి జీతమే తెచ్చుకునేవాడు. నా మనవరాలు చంద్రితో పెళ్లి చేశాను. అందరం పట్నం వెళ్లిపోయాం. ఇద్దరు చిలకాగోరింకల్లాగా కాపరం చేసుకుంటూంటే ఇంతకంటే నాకేం కావాలి అనుకుని సంబరపడేవాణ్ని. ఇద్దరు ఆడపిల్లలు పుట్టారు. వాళ్ల ఆటపాటలతో నాకు కాలమే తెలిసేదేకాదు. ఓనాడు సాయంత్రం ఇంటికి వస్తూండగా లారీ ప్రమాదం జరిగిందనీ, పెద్ద దెబ్బలు తగిలి, నిముషాల్లోనే వాడి ప్రాణాలు పోయాయని వాడి స్నేహితులు వచ్చి చెప్పారు. దేవుడే అలాచేస్తే మనమేం చేయగలం" అని కళ్లుమూసుకుని, కాస్సేపు అలాగే వుండిపోయాడు.

కాత్యాయినికి చాలా బాధ అనిపించి కళ్లు చెమ్మగిల్లాయి "అయ్యో అలాగా నాకు తెలియదుసుమా! విషయం ఎత్తి నిన్ను బాధ పెట్టాను. నీకు చాలా పెద్దకష్టమే వచ్చింది." అని కాస్సేపాగి "యాక్సిడెంటు కదా! నష్టపరిహారం బాగానే వచ్చివుండాలి. ఈ పరిస్థితులలో డబ్బైనా వుంటే మీ కుటుంబానికి ఆసరాగా వుంటుంది కదా! ఎంతయిచ్చారేమిటి?". "పోలీసుల చుట్టుతిరిగి రెండువేలు ఖర్చు పెట్టాను. పదినెలలయ్యాక ఎనిమిది వేలు నాచేతిలో పెట్టారు. డబ్బు చూడగానే, నాకోడలికి కొత్తకోరికలు పుట్టుకొచ్చాయి. వయసులో వున్న పిల్లకదా తనకు నచ్చిన వాడిని మారుమనువు చేసుకుంటానని చెప్పి, ఏమంటావు తాతా! అని నన్నే అడిగింది. నేను మాత్రం ఏమనగలను, పోయిన వాడెలాగూ లేడు దాని నూరేళ్ల బ్రతుకు ఎందుకు నాశనమవ్వాలి. అదీ పిల్లలైనా సుఖంగా వుంటే అంతే చాలనుకుని నాలుగక్షింతలు వేశాను. నా దుఃఖాన్ని నాలోనే దాచుకున్నాను. వాళ్లు పట్నంలో కాపురం పెట్టారు. నా మనవరాళ్లు మాత్రం తాత దగ్గరే వుంటామని గోల పెట్టారు. సరేనన్నాను. వాళ్లను చూసుకుంటూంటే నాకూ కాస్త తృప్తి కలిగి, మనుషుల్లో పడ్డాను. పుట్టిపెరిగిన వూరు కదా అని మళ్లీఇక్కడికి వచ్చి మునపటిలానే ఈ సరుకులమ్ముకుంటున్నాను. కోడలెప్పుడైనా వచ్చి పిల్లలను చూసుకుని తనకున్నదేదో పెట్టివెళ్తూంటుంది. అంతకంటె అది మాత్రం ఏం చేయగలదమ్మా?" అన్న ప్రశ్నకు కాత్యాయిని అవాక్కయింది. ఇంత జరిగినా కోడలిపట్ల ద్వేషం, కోపం రవంతయినా లేవే! అని ఆశ్చర్యపడింది. రంగయ్య తన ధోరణిలో చెప్పుకుపోతున్నాడు. నేను వెళ్లగానే "తాత వచ్చాడు" అని సంబరంతో ఎదురువచ్చి నేనిచ్చినవేవో తింటూ, నవ్వుతూ కబుర్లు చెప్తారు. వాళ్ల ఆనందం కోసమేనమ్మా నా యీపాట్లన్నీ" అని ఆకాశం వైపు చూసి "చీకటి పడిపోతోందమ్మా. మాటల్లో పడిపోయాను. తమరికి కావలసినవేవో చెప్తే కొలుస్తాను" అని ఆమె వైపు చూశాడు. కాస్సేపు ఆలోచించి "నీదగ్గరున్న సరుకంతా తీసుకుంటాను. దసరా పండుగలొస్తున్నాయి కదా పిల్లలకు పప్పు బెల్లాలు పంచిపెడతాను." అనగానే తాత ముఖం విప్పారింది. అమ్మగారి దయవలన ఇంక తిరగనక్కరలేదు. అన్ని రకాలు కొలిచి, పొట్లాలు కట్టి ఎనభైనాలుగు రూపాయలయిందని చెప్పాడు. ఇంతలో ఒక వీధికుక్క వచ్చి అతని కాళ్ల దగ్గర తోక ఊపుకుంటూ పడుక్కుంది. అతను నవ్వుతూ దాన్ని బుజ్జగించి "మొన్న ఆదివారం నాడు చిన్న రొట్టెముక్క పెట్టానని అప్పటినుండీ నన్ను వదలదు. ఆలస్యం అయిందని నాకోసం వచ్చింది. చూశారా దీని విశ్వాసం." కాత్యాయిని ఇచ్చిన వంద రూపాయల నోటు తీసికొని, మిగిలిన డబ్బు తిరిగి ఈయబోగా, ఆమె వారించి, ఈ వేళ నిన్ను చూడటం నాకానందంగా వుంది. అది నీతో పంచుకోనీ. ఆ డబ్బుతో నీ మనవరాళ్ళకి ఏదైన మిఠాయి కొని తీసికొని వెళ్ళు." ఇంకాస్సేపు అతనితో మాట్లాడాలనిపించింది. "రంగయ్యా! ప్రతిరోజూ ఎన్ని గంటలకు బయలుదేర్తావు. ఇంతసేపు వీధివీధి తిరిగితే నీకు మిగిలేదెంత? మీముగ్గురికీ సరిపోతుందా?"

"అశకంతెక్కడమ్మా. రోజు ఎంత మిగుల్తే దాంతోనే సరుకులు కొని, ఇంటికి వెళ్తాను. నేను పిల్లలూ ఇంత వండుకుని తిని, పడుకుంటాము. చీకట్నే కోడికూయగానే లేచి, ఇల్లు శుభ్రం చేసుకుని స్నానం చేసి, వెంకన్న బాబు పటానికి దణ్ణం పెట్టుకుని, అన్నెం పున్నెం ఎరగని పసి పిల్లలందర్నీ చల్లాగా చూడు తండ్రీ అని ప్రార్థిస్తాను. ఇంక వెళ్లొస్తానమ్మా, దయుంచండి" అని మెల్లగా గేటు తీసుకుని వెళ్లిపోయాడు. కాత్యాయిని హృదయం ద్రవించి, వింత అనుభూతిని పొందింది. ఉన్న చోటనే చాలాసేపు నిలబడి పోయింది. చటుక్కున స్ఫురించింది మొన్న ముక్కోటి ఏకాదశి నాడు ఆచారిగారు ప్రవచించిన గీతోపన్యాసం మెదిలింది. స్థితప్రజ్ఞుని లక్షణాలను చక్కగా వర్ణించి బోధపరిచారు. వెంటనే లోనికెళ్లి "గీతామకరందం" గ్రంథం తెరచి రెండవ అధ్యాయంలో అర్జునుడు స్థితప్రజ్ఞుని లక్షణాలేమిటని, అతడెలా ప్రవర్తిస్తాడనీ ప్రశ్నించగా శ్రీకృష్ణుని సమాధానం వివరంగా చదివింది.

2వ అధ్యాయం,55వ శ్లోకం:

ఆత్మన్యేవాత్మనాతుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే

56వ శ్లోకం:

దుఃఖే ష్యనుద్విమగ్నమనాః సుఖేషు
విగతస్పృహః వీతరాగ భయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే

57వ శ్లోకం:

తత్తత్ప్రాప్య శుభాశుభం
నాభిమందతి నద్వేష్టి తస్యప్రజ్ఞా ప్రతిష్ఠితా

కాత్యాయని ఈ శ్లోకాలను, అర్థతాత్పర్యాలను మళ్లీమళ్లీ చదవగా రంగయ్యలో ఈ లక్షణాలన్నీ వున్నట్లుగా గ్రహించడానికి ఆట్టేసేపు పట్టలేదు. శ్లోకాల సారాంశం "మనస్సులోని కోరికలన్నీ వదలి, తనయాత్మయందే తాను తృప్తిని పొందే వాడు, సుఖదుఃఖాలకు, సంతోషమూ, ఉద్విగ్నతా చెందనివాడు, తన మనసునకు శరీరానికి ఎంత క్షోభకలిగినా, చలించనివాడు, రాగద్వేషాలు, భయక్రోధాలు అంటనివాడే స్థితప్రజ్ఞుడు" అని శ్రీకృష్ణపరమాత్మ వివరించాడు. పుస్తకం మూసి ఆమె ఆలోచనలో పడింది. వృద్ధాప్యంలో ఆ-దుకోవలసిన కొడుకు మాయమయ్యాడు. కోడలు తన సుఖం మాత్రం

చూసుకొని, వెళ్లిపోయినా, ఆమెను తప్పుపట్టకపోగా, ఆశీర్వదించిపంపాడు. ఇన్ని కష్టాలు వచ్చినా, భగవంతుణ్నే నమ్ముకుని, కర్తవ్యాన్ని నిర్వహించి, ప్రశాంతంగా జీవిస్తున్న ధీరుడు. రంగయ్యే నిజమైన స్థితప్రజ్ఞుడు అని మనస్ఫూర్తిగా భావించడం వలన అసంకల్పితంగా మాటలు పైకే వచ్చేశాయి. అపుడే ప్రవేశించిన శివరాం "భగవద్గీతను ముందుంచుకుని కృష్ణునితో మాట్లాడుతున్నావా?" అన్న మాటలకు ఆమె ఉలిక్కిపడి, కాస్త సిగ్గుతో తలవంచుకున్నది. "సారీ! కాత్యాయినీ తొందరగా రాలేక పోయాను. రాజారావు చిన్నకొడుక్కి హఠాత్తుగా కడుపునొప్పి వచ్చిందట నేను వెళ్లేసరికి ఆదుర్దాగావున్నారు. వాళ్లకి సాయంగా హాస్పిటలుకి వెళ్లాము. డాక్టరుగారు పరీక్షించి, అంత ప్రమాదంలేదని ఇంజక్షనిచ్చారు. ఇప్పుడు కాస్త సర్దుకుంది. రేపింటికి తీసుకుని వస్తారు. మన ప్రోగ్రాం రేపటికి మార్చుకుందాము."

"మీరు చాలా మంచి పని చేసారు. స్నేహితులకు సహాయం చేయడం కంటె ముఖ్యమైన పని ఏం వుంటుంది. రేపు ఇద్దరం వెళ్లి చూసి వద్దాం. అవసరమైతే వాళ్లతో నేనొకరోజు వుంటాను. ఈరోజు మన తోటలో వెన్నెల భోజనాలు చేద్దాం. నేనొక గంటలో ఏర్పాట్లు చేస్తాను."

అన్నట్టుగానే వారి తోటలో వేడివేడి వేపుడుకూర, వంకాయ పెరుగుతో తృప్తిగా భోజనాలు ముగించి, కబుర్లలో పడ్డారు. వాతావరణం ఆహ్లాదకరంగా వుంది. పెరట్లో నుంచి నైట్‌క్వీన్ పూలు సువాసనలను వెదజల్లుతున్నాయి. చల్లని వేళలో కాత్యాయిని మెల్లగా సాయంత్రం రంగయ్యరావడం, తమ సంభాషణ పూసగుచ్చినట్లు చెప్పసాగింది. "అంత వ్యతిరేక పరిస్థితులలో కూడ అతని మనోనిబ్బరం కర్తవ్యపాలన తనని ఎంత కట్టుకున్నాయో చెప్పి, మొన్న గీతోపన్యాసంలో చారిగారు వర్ణించిన స్థితప్రజ్ఞుడితడేనని నాకనిపించింది. ఈ రోజు అతని రాకవలన నాకెంతో మేలు జరిగింది. అతని నుండి ఎన్నో విషయాలు అర్థం చేసుకున్నాను. భగవంతుడు నాకెన్నో వరాలిచ్చాడు. దేవుడిలాంటి భర్త, చక్కటి పిల్లలు, ప్రేమాలయంవంటి మన యిల్లు, ఇన్ని వున్నా నాకు తృప్తి వుండేది కాదు. నా తెలివితక్కువతనం తెలిసివచ్చింది." ఆసక్తిగా వింటున్న ఆమె భర్త ప్రేమగా భుజంతట్టి "నీ విజ్ఞత, ఆలోచనాసరళి నాకెంతో నచ్చాయి. ఉన్నతమైన రంగయ్య వ్యక్తిత్వానికి జోహార్లు. కాని మనింట్లో మనం సంతోషించడం వలన ప్రయోజనమేముంటుంది? ఇకనైనా అతడు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఏదైనా ఏర్పాటు చేస్తే బాగుంటుంది" ఆమె చటుక్కున తలెత్తి "ఆ సూచన కూడా తమరే చెప్పాలి" అంది నవ్వుతూ. "రంగయ్య మనుమరాళ్లను మంచి స్కూల్లో జేర్పి చదివిస్తే, చక్కగా చదువుకుని వాళ్ల బ్రతుకులు తీర్చిదిద్దుకుంటారు. విద్యకంటె విలువైన వస్తువు వుండదు. ఈ మధ్య తోటపనంతా మనం చేసుకోలేకపోతున్నాం కదా! రంగయ్యని మన తోటమాలిగా పెట్టుకో. పెద్దవాడు ఎండను తిరగక్కరలేకుండా నీడపట్టున పని చేసుకుంటాడు. మన ఔటు హవుసులో వాళ్లు వుంటారు. కొద్దిగా జీతమిద్దాము. అంతేకాదు. మన బాధ్యతలన్నీ తీరాయికదా! పిల్లలు చక్కగా సెటిలవుతున్నారు. మన ప్రేమ, ధనంలో కొంత భాగం ఈ విధంగా సద్వినియోగం అవుతుందని నా వుద్దేశం. "ఏమంటావు అన్నట్లుగా ప్రక్కకు తిరిగితే, కాత్యాయిని ముఖం సంతోషంతో వెలిగిపోతోంది. "మీ సూచన అద్భుతంగా వుంది. నాకు బ్రహ్మాండంగా నచ్చింది. మనువరాళ్లు దుర్గ, లక్ష్మి బడికి వెళ్తారంటే రంగయ్య ఎంతపొంగి పోతాడో! రేపే ఖబురు పెట్టి చెప్తాను. నా బర్త్‌డేకి బెస్టుగిఫ్టు సంపాదించాను." అంటూ ఏదో జ్ఞాపకం వచ్చినట్లు Greeting Card తీసి శివరాం వ్రాసిన "Love increases when we share with others" అన్న వాక్యం క్రిందుగా "Happiness also" అని వ్రాసింది. ఒక్క మాటుగా చల్లటి గాలి వీచగా ప్రకృతిమాత తన ఆనందాన్ని తెల్పుతూ ఆ దంపతులపై జాజిపూలను రాల్చి వాతావరణాన్నీ, వారి జీవితాలనూ కూడ పరిమళభరితం చేసింది.

ఓం తత్సత్: సర్వేజనా: సుఖినోభవంతు.

## An Indelible Memory

This year's Navarathri and Deepavali bring painful memories to our hearts. For most of us, the last time we saw Dr. Kidambi Raghunath was last Navarathri at Usha and Shyam's place.

Our association with him began fourteen years ago when our daughter became Smt. Prabha's student to learn vocal music. He would make it a point to greet us and speak with us. Although he was such a high achiever and an eminent person on the socio-cultural front, he was always very unassuming. We always looked forward to our weekly chats.

Being an avid traveler he gave my daughter an international coin currency collection. Also, every year we would receive our first calendar from him. His ever-willing nature to help with a smile is the image frozen in many of our minds.

It is with deep sadness that we remember the loss of Dr. Raghunath on this first anniversary. He had a big heart and a deep sense of commitment to society, culture, and literature. Something we can learn from his life is how to always be productive. He holds a special place in our family and was one of our well wishers. We respect him and we miss him a lot. Sincere regards to his wife Smt. Prabha, daughter Usha, and son-in-law Shyam. -- Balu, Vijayalakshmi and Vibha

(Thanks for expressing thoughts that so many of are going through – Editor)

## A Sweet Lesson

**- Giridhar Veeramaneni, Toronto**

When I was a kid, I used to spend a lot of time watching through my kitchen window. Opposite to our window was the kitchen window of our neighbor's. Our houses were squarely back-to-back. I could see almost everything that was going on in their house. I guess they could see what was gong on in our house too. There was a kid in that house who was almost my age. His father was on medication and used to take an injection every morning and evening. And his mother spent most of her time in the kitchen. Very often his mother used to make sweet meats and for this reason, more than anything else, I would sit by the window, and watch.

She made mouth-watering cakes, desserts, puddings, pastries, cookies and several other items. Like a fly drawn to a web, I was pulled towards the soft, colorful, glazed sweet meats. With my face pressed to the grill, and my tongue drooling out, I wistfully looked at them, like an unfortunate animal in the cage of a zoo, hoping to be let out into the free world. It was interesting to watch how she beat the eggs, whipped the cream, prepared the mixture and baked the sweets. When she pulled out the tray from the oven, the aroma of the baked sweets hit my nose and saliva oozed over my tongue. After she was done with the preparation, she packed them in a box and kept it over a shelf.

My mother never liked, me watching into the neighbor's kitchen. Whenever I watched, she was jealous of the other lady. She made similar kind of sweets. Somehow my neighbor's looked more tempting and smelled better. You know? The pastures on the other side are always greener.

One day I couldn't control myself, and no matter what the out come, I had decided to steal a couple of sweets. I entered my neighbor's, when I guessed there was no one in the kitchen. I tried to reach the box on the shelf, but it was too high for me. After a couple of attempts, I made a huge jump and knocked the box with all my force. The box tipped. The sweets tumbled out of the box as it fell, landing upside down on my face. I pulled the box off my face; and saw my neighbor's mom standing right in front of me. As soon as she looked at my face, she burst into laughter.

I knew my face looked messy. I was not sure if she realized that I came into her kitchen to steal her sweets. Out of shame, I lowered my head and stood in quiet.

She took a napkin, gently held my chin up and wiped the mess off my face. "If you ever need sweets," she said, "you can come and ask me. You don't have to steal." "I am sorry," I said. "They looked so yummy. I couldn't control myself." "I noticed that, when you were looking at them from your kitchen window," she said and packed a couple of sweets for me. I took the packet and came home running.

I opened the packet and ate one. They tasted very bland. There was no sugar in them. Whatever my mom made were far better than what were in the packet. It was then, I realized that the man of the house was a diabetic patient, and they do not use sugar in their sweets.

I felt stupid for overlooking the sweets that were made at home. I felt ashamed for ignoring my own mother. It is very common that people find others to be better, while forgetting the best in themselves. It was an experience that taught me a sweet lesson.

### The Need to Write in English

Though people around the world have a general idea about India, many people are still very ignorant and skeptical about Indian culture, philosophy, spirituality and traditions. India is the birthplace of Vedas, Upanishads and great Indian epics like Ramayan, Mahabharath...etc and many Indians are very proud about it. Respecting those great scriptures, Indians in general follow the path of 'simple living and high thinking'.

But, unfortunately people in the west are misunderstanding Indians. Because, they can see only how an Indian appears and not what's in his brain. Their opinions are based on physical observation of obvious things like, wall posters of Hindu deities or someone worshipping in front of a statue. For many people 'seeing is believing'. From my personal experience I can say that, some of the people have following opinions about India and its people:

1) Ramayan and Mahabharath are fairy tales and Indians (especially Hindus) have elevated some of the characters in them to the status of God.
2) People who meditate experience hallucinations
3) Hindus do not have a proper religion and they pray to lifeless statues. So, they are very poor.
4) Rama loved the company of monkeys and Krishna was a womanizer.

Some religious writers, especially Jehovah's Witnesses, have written many things to denigrate Hinduism. Many western writers in the past have deliberately undermined the profundity of Hindu scriptures.

Whenever an Indian student goes to school, he has to face other students who look at him with doubts and skepticism. Being in minority, he may not feel comfortable about that. Some people, who are afraid to express themselves openly, try to blend with the mainstream by changing their names.

So, I believe, there is a need to write books in English to express ourselves clearly to a reader who is curious to know about India. There is also a need to undo the damage done to the image of India, and especially to Hindus, by western writers. I think an Indian can do a better job of writing about India, its culture, religions and traditions, rather than a westerner.

In the past, people like Swami Vivekananda, A.C.B.V Prabhupada...etc, have written books to elevate the image of India. But, there is still a lot of work to be done. Our writing should not be aimed at taking revenge or denigrating others belief's, but, only to express ourselves clearly and to imbibe self-respect and confidence in younger generation.

(Giridhar published a book of short stories "Enjoy the Journey". The book was released at the Fourth America Telugu Sadassu held on October 9-10, sponsored by Vanguri Foundation and TFAS. Congratulations Giridhar! - Editor)

## అమెరికాలో వసంతం

వైదేహీ శశిధర్

శీతాకాలమంతా ఎడతెగకుండా ఒక్కోసారి ముత్యాల ధూళిలా
మరోసారి మంచు పుష్పాల్లా మా ఇంటి ప్రాజణంలో
కురిసిన మంచు కింద సుప్తంగా నిద్రించిన వసంతం
స్వప్నాలు లేని సుఖనిద్ర నుంచి మేలుకుని
బద్ధకంగా ఒళ్ళు విరుచుకునే ఇంద్రధనస్సు లాంటి సుందరి
సిగ వీడిన శిరోజాల కొనచివర్లలా
చిందరవందరగా మొలకలెత్తిన పచ్చిక
పరచిన పచ్చల తివాచీ మీదనుంచి నడచి వచ్చి
మా ఇంటి తలుపు తడుతుంది.

ముప్పయ్యార్ు గంటలసేపు ఆస్పత్రిలో నైట్ కాల్ చేసి
ఎమర్జెన్సీరూంలో ఉరుకులు పరుగులు
ఆపరేటింగ్ థియేటర్లలో అష్టావధానాలు
కన్సల్టేషన్ల కథాకళీలు అవిశ్రాంతంగా చేసి చేసి
అలసిన నా కన్నులకు
నవపల్లవ కుసుమ కోమల వసంతాంగన కాని
ఆమె మృదు శిరీష మధుర దరహాసం కానీ
సాచిన స్నేహహస్తం గానీ కనుపించక
కనపడినా గుర్తించక
యాంత్రికంగా ఇంట్లోకి అడుగు పెడతాను.

ఎంతో సంరంభంగా ఇన్నాళ్ళ తర్వాత
ఈ కర్కశ శిశిరాంతంలో ఇంత అపురూపంగా
ప్రాజణంలో అడుగిడిన తనకు
స్వాగత సన్నాహాలు మంగళహారతులు లేకపోయినా
పలుకరించను కూడా లేదని చిన్నబోయిన ముఖంతో
వసంతం మా మెట్ల మీద అలుకగా కూర్చుంటుంది.

అప్పుడిదాక ఎక్కడ ఉన్నాయో కానీ ఆమె రాకతో
నాజూకుగా విచ్చుకుని పసుపుభరిణెలలా
డాఫడిల్ పుష్పాలు ఆమె పాదాలు ముద్దిడతాయి
వయ్యారంగా విరబూసి ఎరుపు నారింజ వన్నెలతో
పంతంగా పారాణిదిద్దుతాయి ట్యులిప్ మొగ్గలు
చిన్నబోయిన సఖి చెంపలలో స్నేహంగా
కెంపులకాంతిని అద్దుతాయి గులాబి బాలలు
రంగు రంగుల పూలమాలల్ని సరాగంగా
ఆమె గళంలో అలంకరిస్తాయి గ్లాడియోలై.

మా ఇంట్లో స్టెతస్కోపులు కరెంట్ మెడికల్ డయగ్నొసిస్‌లు
కంప్యూటర్లు సిడిరాంల మధ్యనకంటే
గులాబీలు, ట్యులిప్‌లు, డాఫడిల్స్ మధ్యనే సౌఖ్యంగా
ఉంటుందని తెలుసుకుని
వసంతం మా పూల మొక్కలలో పొదరిళ్ళలో
తన సామ్రాజ్యాన్ని నెలకొల్పి
మా ప్రాంగణంలో వేయి సౌందర్యకీలల్ని వెలిగిస్తుంది.
నేను మాత్రం హడావుడిగా నా స్టెతస్కోపు,
సూచర్ రిమూవల్ కిట్ ఫార్మకోపియాలు
సర్దుకుని మరో కాల్‌కి సిద్ధమవుతూ ఉంటాను.

## What Do Cultural Associations Mean to Me?

**By Rajita Bhavaraju, Bridgewater, New Jersey**

Twenty years ago, if you asked me this same question, my answer would be entirely different than it is today. It was then that my family and I seemed to be in the *background* of Association functions and programs – mired in a background of never seeing the programs or participating in events, but always putting together the program, serving the food, and cleaning up afterwards so that the rented hall would have us back again. Do not ask me why, but I continued this work in college as well, not being able to stay away from the "background" and later continued in this manner to assist in work of professional and outside community service organizations.

While these experiences could seem to lead to a negative perception of associations, I later realized that being the background was not too bad after all. In fact, it gave me skills and expectations for my own job performance today. I now direct an education and training department for a public health institute. My ability to organize and put on an effective health promotion and education program has stemmed much in part to the background work from those very associations. Frankly, what has made me successful is not being afraid to get my "hands a bit dirty."

Before this starts to sound like a personal statement for a college application, I should say the background is not only what associations are all about. Just take a look at the TFAS logo; it shows a lotus with a newly formed shoot sprouting from the top. Associations are about bring culture to the next generation as well. People like Dr. Ramakrishna Jonnada and others like him started a Telugu association in a small way to not only remember a piece of their home, but to bring this culture to their children. After my children were born, I began to look at cultural associations in different way also, the same way that my parents and Dr. Jonnada did. In fact, even those people who are in my age group but did not grow up in the US like me, are the new faces we see at the association events. They either come to feel a connection with others or to bring culture to their children. Or, if I can stretch things further, some of those individuals are serving in the "background" which will make a difference for them and their children.

So what do associations mean to me, well, the fact that I have come back full circle (and am even writing this article for an Association magazine) should say it all! For those of you who are contemplating taking on a leadership position in or even just attending a cultural association event, just take the plunge. You will find that the reward is worth it.

# కారు కూతలు (3) -- ప్రవాస మధుమాసాలు

కృష్ణకిషోర్ ధారా, **Dayton, NJ**

బాలాజీ కారులో ఎక్కి కుర్చోగానే ఈసారి మురళి, కల్పనల వంతు కాబట్టి (నడుపుతున్న ప్రసాదు మినహాయించి) అందరం వారి వంక ఆసక్తిగా తిరిగాం. నా వంతుగా నేను వారు చెప్పిన విషయాలు వ్రాసుకోవడానికి సిద్ధమయ్యాను. ముందుగా మురళి మొదలుపెట్టాడు.

'మావిగున్న కొమ్మన మధుమాసవేళ పల్లవము మెక్కి కోయిల పాడుటేల? పరుల తనియించుటకో? తన బాగుకొరకా? గాన మొనరింపక బ్రతుకు గడవ బోకా?' అని బావుకతతో చెప్పిన కృష్ణశాస్త్రిగారి కోయిలలు భారతదేశంలో ఇప్పటికీ పాడుతున్నాయో లేదో తెలియదుగాని ఈ ప్రవాసాన మాత్రం ప్రేమ కూతలు బాగానే వినబడుతుంటాయి. మనకు అర్థం కాని వేరే జాతి ప్రేమలు, మనకవసరంలేని భిన్నవయస్సు ప్రేమకలాపాలు వదిలేసినా, మనకు అర్థమయ్యే గీతాల శాతం బాగానే ఉంటుంది. ఏదో దగ్గరే కదా అని ప్రక్కింటమ్మాయిని ప్రేమిద్దామనుకుంటె అసలు ప్రక్కింట్లో ఎవరున్నారో తెలియదు. ఏ జాతో తెలియదు. పోని జాతిదేముంది చిలకాగోరింకలని మనవాళ్ళు ఏప్పుడో జాతులని ప్రేమలో కలిపెశారు కదాని ప్రేమిద్దామంటె ఏమి మాట్లాడాలో తెలియదు. అందుకని ఈ ప్రవాసాన స్వజాతి ప్రేమ గీతాలు బాగానే వినబడుతుంటాయి. ముఖ్యంగా విశ్వవిద్యాలయలలోను, సాఫ్ట్వేర్ (హెచ్-1) ఉద్యోగాలలోను కనపడుతుంటాయి. అక్కడ మనవాళ్ళు కాస్తేక్కువ కనబడుతుంటారు కదా.

ముందు విశ్వవిద్యాలయాల మాటకు వద్దాం. ఇందులో చాలమంది అప్పటి దాకా ముక్కులు బిగించి పరిక్షలని, గ్రేడ్ లని కుస్తీలు పట్టి అమెరికాకి వచ్చి కాస్త యూనివర్సిటి పరిసరాలకి అలవాటు పడదామనుకునేటప్పుడు మొదలవుతాయి వారి ఇక్కట్లు. అలవాటు పడటమంటే జెట్ లాగ్కి, టిస్యుపేపర్కి తేలికగానే అలవాటు పడతారు. కాని ఈలోగా యూనివర్సిటి తెరుస్తారు. అప్పటి దాకా నిర్మానుష్యంగా ఉన్న ప్రాంగనాలు బిలబిలమంటు విద్యార్థీ, విద్యార్థినీలతో నిండిపోతాయి.. వారు జంటలగా తిరిగడం చూసి మనవాళ్ళు మా భారత సంస్కృతి ఇది కాదని సరి పెట్టుకుంటారు. అంటే వీరికి చిమునెత్తురు లేదని కాదు. ఏదో బాగా చదువుకో మీ అమ్మలాగా వండిపెట్టి నీలాగా బాగా చదువుకున్న రంభలాంటి అమ్మాయిని పెళ్ళాడవచ్చని (ఎవరు చెప్పక పోయినా) మన పెళ్ళిళ్ళ విపణీవ్యవహారం ఉగ్గుపాల తోటే నేర్పుతుంది. అటువంటి అవగాహనా రాహిత్యము తోటి అమెరికాలో ఊహలతోనే సరిపెట్టుకుంటారు. తాను గమ్మునుండిన లోకమ్ము ఊరుకుండునా? ఈలోగా సహ అమెరికన్ విద్యార్థి తన గర్ల్ఫ్రెండని ఓ అమ్మాయిని పరిచయం చేస్తూ నీకు లేరా అని వీరి గుండెల్లో గునపం దింపెస్తాడు. ఆ అమాయకపు ప్రశ్నకి మనవారు అన్నప్రాసన నాటినుంచి తిన్న ఉప్పుకారాలు ఒక్కసారిగా తన్ని విపరీతమైన ఉక్రోషం తోటి ఏదో ఒక సమాధానం చెప్పి తప్పించుకుంటారు. ఓ ఐదారు నెలలు, అంటె పై సెమెస్టరలో, స్నేహితుడు మళ్ళి వచ్చి నా గర్ల్ఫ్రెండ్ 'ఏమిటి మీ ఇండియన్ ఫ్రెండ్ కి గర్ల్ఫ్రెండ్ లేదు పైగా ఏప్పుడు అబ్బాయిలతోనే తిరుగుతుంటాడు కొంపదీసి.......' తన సందేహము అమ్మాయి ప్రశ్న క్రింద మార్చి అడుగుతాడు. ఈసారి ప్రశ్నకు ఉక్రోషము కాస్త ఆవేదనగా మారుతుంది. అప్పుడర్జంటుగా మనవారికి మధుమాసం మోదలవుతుంది.

ఇక అప్పట్నించి వీరు రకరకాల ప్రేమగీతాలనందుకుంటారు. ఈ గొడవలు మనకెందుకు మా దోసపల్లెలో ఉంది నా గర్ల్ఫ్రెండ్ అని ఊహాగీతాలందుకుంటాడొకడు. వీడు హుటాహుటిన వెళ్ళి ఓ రెండు గ్రిటింగ్ కార్డులు కొని, వాటిని గది తలుపులకి, గోడలకి తగిలించి అడిగిన వాడికల్లా కథలల్లి చెబుతుంటాడు. ప్రపంచీకరణ (గ్లోబలైజేషన్) పుణ్యమా అని పూలు పళ్ళూ, ఆకాసం, మబ్బులూ గట్రా ప్రకృతి నైపథ్యంలో నువ్వు, నేను, నింగి, నేల సుబ్బులు, మబ్బులంటూ వ్రాతలున్న కార్డులు ఏక్కడైనా దొరుకుతాయి కదా? అవి పెట్టుకొని వీడు బస్సులో చూసినమ్మాయి గురించో, రైల్లులో చూసాననుకున్న అమ్మాయి గురించో, వాళ్ళ ఊరిలో కళ్ళాపు జల్లుతున్నమ్మాయి గురించో, వీడి వీధి మీదగా ట్యూషన్ వెళ్ళిన అమ్మాయి గురించో, కాలేజిలో విడ్డి పురుగులా చూసినమ్మాయి గురించో, మాత్రము కల్పనా శక్తి లేక పోతె వీడు సినిమాలలో చూసిన సన్నివేశం ఆధారంగా చేసో కథలల్లెస్తుంటాడు. నమ్మిన కొద్ది వీడి ప్రేమకూతల ధ్వని పెరుగుతుంది.

వీడికంటే పైమెట్టు మీద ఉన్నాననుకునేవాడు ఇంకోడు. - ఊహలలో బ్రతకటం వీడికి అప్రతిష్ఠ. దాని ఫలితంగా విశ్వవిద్యాలయానికి వచ్చిన అమ్మాయిలు వీడి గీతాలు వినవలసిందే సేవ ప్రేమకి పునాది అని వీడి ప్రగాఢ విశ్వాసం. అప్పట్నించి వీడు అక్కడ ఇక్కడ, అప్పుడు ఇప్పుడు, ఎందుకు

ఏమిటి అని లేకుండా విశ్వవిద్యాలయానికి వచ్చిన ఓ అమ్మాయి సేవలో ఉంటాడు. ఇక వీడు ఎత్తలేని బరువు ఉండదు, చేయ్యలేని పని ఉండదు. అలా వీడు అమ్మాయి రూముకి ఓ సొఫా ఏత్తినప్పుడొ లేక ఆ అమ్మాయి ఇండియా పెట్టెలెత్తినప్పుడో వీడిని సాదరంగా పిల్చి కొన్ని టీ నీళ్ళు పోస్తుంది. అది వీడు మహా ప్రసాదంలాగా భావించి తరించి అందరికి చెప్పుకుంటాడు. పూర్వం గురుకులంలో ఈ రకమైన సూశ్రుష చెసుకొని ఉంటె గురువుగారు మెచ్చి ఏ బ్రహ్మోపదేశమో చేసేవారు. ముదితలంత తెలికగా మెచ్చునా? ఓ ఆరునెలలు తర్వాత వేసవి శెలవలకి ముందర అమ్మాయి వచ్చి 'సిన్'సినాటి నుంచి మా రవి వస్తున్నాడు కాస్త ఎయిర్'పోర్ట్ నుండి తీసుకురాగలరా' అని గౌరవంగా అడుగుతుంది. ఈ రవిగాడు ఏవరో వాడిన్నాళ్ళు అజ్ఞాతవాసంలో ఎందుకున్నాడో అర్ధం కాక మనవాడు సంధిగ్ధంలో పడతాడు. కాస్త ధైర్యంతో రవిగాడ్ని ఏదుర్కొ గలిగితె వీడి గీతాలు మోహన నుంచి కల్యాణిలోకి మారినట్లే లేకపోతె ఏ వరాళిలోకో మార్చుకోవాల్సిందే

ఇక హెచ్-1ల ప్రేమలు అధిక మాసపు ప్రేమలాంటివి, ఒక పట్టాన తెమలవు. వీరు ఆఫీసులో అందరితో కలిపి కాఫీల దగ్గర మోదలుపెడతారు ప్రేమకలాపాలు. అలా నెలల తరబడి కాఫీలకని తిరుగుతారు. ఎక్కడికి వెళ్ళినా ప్రక్కప్రక్కనే కుర్చుంటారు. మధ్యమధ్యలో గోముగా మట్లాడుకుంటారు. నవ్వుకుంటూంటారు. కాని వచ్చిన చిక్కల్లా ఏమిటంటే అడిగినవారికి అడగనివారికి మేము స్నెహితులమని స్పష్టంగా చెబుతారు. తతిమావారికి విసుగుపుట్టి మానివేయగా ఆఖరికి వీరిద్దరే మిగులుతారు. అలా ఇంకొన్నాళ్ళు సాగిన తర్వాత లావాదేవిలన్ని మాట్లాడుకోని, గిరులు గీసుకోని ఓ నిర్ణయానికి వస్తారు. వీరి ప్రేమగీతాలకి అరోహణ జాస్తి, అవరోహణ నాస్తి. అదండీ ప్రవాస కోయిల పాటల వెనక కథ"ని - ముగించాడు మురళి. మేమందరం కల్పన వైపు సక్తిగా తిరిగాం.

